# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 358 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.02.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## లేబర్ కోడ్ పేరుతో కార్మికుల హక్కులను కాలరాయడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వంమంత్రి సీతక్క



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే1** తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు మంత్రి సీతక్క ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కార్మిక ప్రపంచానికి శుభాకాంక్షలు తెలిపారు. శ్రామికుల పోరాట విజయానికి, హక్కుల సాధనకు సంకేతంగా మే డే నిలుస్తోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ ల పేరుతో కార్మికుల హక్కులను కాల రాసేందుకు ప్రయత్నాలు చేస్తోందని, దీని పట్ల కార్మిక లోకమంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు

## 'తెలంగాణ చేసింది.దేశం అనుసరిస్తోంది' -X లో స్పందించిన తెలంగాణ సీఎం

**హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 1**

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారు. 'తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోంది' అని మరోసారి రుజువైందన్నారు. కులగణన రాహుల్ గాంధీ ఆలోచన అని, భారత్ జోడో యాత్రలో దూరదృష్టితో తీసుకున్న నిర్ణయమని పేర్కొన్నారు. కులగణనను దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో తమ ప్రభుత్వం విజయవంతంగా చేసి చూపించిందన్నారు. ఈ విషయంలో దేశానికే మార్గదర్శకంగా నిలిచామని తెలిపారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పోరాడిందని, ఢిల్లీలోనూ ఆందోళన చేసిందని గుర్తుచేశారు. ఇది ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ సాధించిన గొప్ప విజయమని కీర్తించారు. కులగణన చేపట్టాలన్న నిర్ణయం



తీసుకున్నందుకు ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## కులగణనపై కేంద్రం ప్రకటన తెలంగాణ సీఎంకు అభినందనలు



**హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 01**

దేశవ్యాప్తంగా కులగణనకు కేంద్రం ఆమోదం జనాభా లెక్కలతో పాటుగా కులగణన ఉంటుందన్న కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్, సలహాదారు కే. కేశవరావు, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మధు యాష్కీ, ఎంపీలు, కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు. కులగణనకు కేంద్ర కేబినెట్ ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కృషిని అభినందించిన బీసీ నాయకులు

## అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన రాత్రికి రాత్రి చేపట్టలేమని తేల్చి చెప్పిన కేంద్రం

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 1**

అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) రాత్రికి రాత్రే చేపట్టలేమని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకోసం 2026 జనాభా లెక్కల సేకరణ వరకు వేచి చూడాల్సిందేనని తెలిపింది. ఇది చిన్న విషయం కాదని, పెద్దఎత్తున కసరత్తు చేయాల్సి ఉంటుందని సర్వోన్నత న్యాయస్థానానికి నివేదించింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం-2014లోని సెక్షన్ 26 ప్రకారం.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాలు పెంచేలా కేంద్రానికి ఆదేశాలివ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె.పురుషోత్తంరెడ్డి 2022 జూన్7న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కొత్తగా ఏర్పడిన ఈ రెండు రాష్ట్రాలను మినహాయించి... కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీరు అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలను మాత్రమే పునర్విభజించడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై సమాధానం చెప్పాలని ప్రతివాదులైన కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ వ్యాజ్యం బుధవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. పిటిషనర్ తరఫున న్యాయవాది రావు రంజిత్ వాదనలు వినిపించారు, డీలిమిటేషన్ కమిషన్ నోటిఫికేషన్లలో రాష్ట్రాలను చేర్చడం, మినహాయించడం అనేది కేంద్ర ప్రభుత్వ బాధ్యతని ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో పేర్కొందని గుర్తు చేశారు. ఈ విషయంలో ఇప్పటికీ కేంద్రం తన సమాధానం చెప్పలేదని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రం తరపు అదనపు




సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ స్పందిస్తూ.. డీలిమిటేషన్ ప్రక్రియ కోసం 2026 జనాభా లెక్కల వరకు వేచి ఉండాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పిటిషనర్ పదేపదే ప్రస్తావిస్తున్న జమ్మూకశ్మీరు కేంద్రపాలిత ప్రాంతమని గుర్తు చేశారు. కేంద్రపాలిత ప్రాంతం కాబట్టే అక్కడ డీలిమిటేషన్ సాధ్యమైందని.. దానితో ఏపీ, తెలంగాణకు సంబంధం లేదన్నారు. ఈ వాదనపై రావు రంజిత్ అభ్యంతరం తెలిపారు. ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూకశ్మీరు హోదా మారిందని తెలిపారు. ఆయన వాదనలపై జస్టిస్ సూర్యకాంత్ అసహనం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీరు గురించి ప్రస్తావించవద్దని సూచించారు. రంజిత్ తన వాదనలు కొనసాగిస్తూ.. డీలిమిటేషన్ విషయంలో ఉత్తరాది, దక్షిణాది మధ్య ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. కేంద్రం చెబుతున్నట్లు 2026 తర్వాత కూడా దక్షిణాదిన ఈ ప్రక్రియ చేపట్టే పరిస్థితి కనిపించడంలేదని తెలిపారు. జమ్మూకశ్మీరు కంటే ఐదేళ్ల ముందు ఏర్పడిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను డీలిమిటేషన్ అంశంలో ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని ప్రశ్నించారు.

## నేడు, రేపు మూడు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మే 1**

నేడు, రేపు మహారాష్ట్ర, కేరళ, ఏపీలో మోదీ పర్యటన రేపు ముంబైలో వరల్డ్ ఆడియో విజువల్ అండ్.. ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను ప్రారంభించనున్న మోదీ కేరళలోఅంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవును.. జాతికి అంకితం చేయనున్న ప్రధాని మోదీ రేపు ఏపీలో పర్యటించనున్న ప్రధాని మోదీ అమరావతిలో రూ.58 వేల కోట్ల విలువైన.. అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు రోడ్డు, రైలు ప్రాజెక్టులను ప్రారంభించనున్న మోదీ


## భారత్ పాక్ సరిహద్దులో ఉద్రిక్తతలు

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 1**

భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. నియంత్రణ రేఖ వెంబడి మరోసారి పాక్ రేంజర్ల కాల్పులు జరపడంతో ఉద్రిక్తలు చోటు చేసుకున్నాయి. కుప్వారా, యురి, అఖ్నూర్‌లో కాల్పుల మోత వినిపిస్తుంది. భారత సైనిక స్థావరాలు లక్ష్యంగా పాక్ కాల్పులు ప్రారంభించడంతో భారత్ కూడా సమర్థవంతంగా దానిని తిప్పికొట్టింది.

పాక్ కాల్పులను...

పాక్ సైన్యం కాల్పులను తిప్పికొట్టిన భారత సైన్యం నియంత్రణ రేఖ వద్ద సాధారణ పరిస్థితులు తెచ్చే ప్రయత్నం చేస్తుంది. మరోవైపు ఇప్పటికే పాక్ డీజీఎంవోతో భారత డీజీఎంవో చర్చించారు. పాక్ సైన్యం కాల్పులపై భారత్



ఆగ్రహం వ్యక్తం చేసింది. పాక్ గట్టిసమాధానం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిక జారీ చేసింది. దీంతో సరిహద్దుల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి.






## రేపు అమరావతి పునఃప్రారంభ పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన.






**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే1**

అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రతిబింబించేలా ప్రత్యేక పైలాన్. అమరావతిలో ప్రత్యేక పైలాన్ ఏర్పాటు చేస్తోన్న ప్రభుత్వం ప్రత్యేక పైలాన్ ను ఆవిష్కరించనున్న ప్రధాని మోదీ అమరావతిని సూచించేలా ఆంగ్ల అక్షరం ఏ ఆకారంలో పైలాన్. బహిరంగ సభ వెనుక వైపు పైలాన్ ఏర్పాటు చేస్తోన్న అధికారులు పైలాన్ మధ్యలో గ్రానైట్ రాళ్లపై ప్రధాని సహా సీఎం చంద్రబాబు తదితరుల పేర్లు. ప్రజలను ఆకట్టుకోనున్న దాదాపు 20 అడుగుల పొడవున్న పైలాన్

## హైదరాబాద్ విప్రో సర్కిల్‌లో మన్మోహన్ సింగ్ భారీ విగ్రహం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే1**

దివంగత మాజీ ప్రధాని, కాంగ్రెస్ నాయకుడు మన్మోహన్ సింగ్ భారీ విగ్రహాన్ని ఐటీ కారిడార్‌లోని విప్రో జంక్షన్ వద్ద ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్న హెచ్ఎండీఏ జంక్షన్ పక్కనే ఉన్న స్థలంలో ఉద్యానవనాన్ని తీర్చిదిద్ది, అందులో విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు కార్యాచరణ సిద్ధంచేసిన హెచ్ఎండీఏ.

## అంగన్వాడీలకు వేసవి సెలవులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 1**

ఇయ్యాల్టి నుంచి నెలరోజుల పాటు అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు హైదరాబాద్,అంగన్ వాడీ కేంద్రాలకు గురువారం నుంచి నెల రోజుల పాటు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించింది. తల్లిదండ్రులు, అంగన్ వాడీ యూనియన్ల విజ్ఞప్తి మేరకు మహిళా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క నిర్ణయం తీసుకున్నారు. ఆమె ఆదేశాల మేరకు అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అమీర్ పేట వెంగళరావునగర్ లోని కమిషనరేట్ లో బుధవారం అంగన్ వాడీ యూనియన్ నేతలతో డైరెక్టర్ కాంతి వెస్లీ సమావేశమయ్యారు. అనంతరం సెలవులు ప్రకటించారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సెలవుల్లో కూడా అంగన్ వాడీ పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు గుడ్లు, సరుకులు అందిస్తామని డైరెక్టర్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ నెల రోజులు అంగన్ వాడీ టీచర్లు ఇంటింటి సర్వే, ఇండ్లకు వెళ్లి ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్చేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డైరెక్టర్ ఆదేశించారు. సెలవులు ఇచ్చినందుకు ప్రభుత్వానికి యూనియన్లు ధన్యవాదాలు తెలిపారు.

కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లకు గుడ్ న్యూస్

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల్లో పనిచేస్తున్న సీఆర్టీలు




(కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లు)లకు 21 రోజుల సమ్మెకాలంకు వేతనాలు, మరణిస్తే అంత్యక్రియల కోసం రూ.30 వేలు ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా బుధవారం ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ శరత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులను ఐటీడీఏల నుంచి చెల్లించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకు, ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ శరత్ కు 2వేల టీచర్ కుటుంబాలు, తెలంగాణ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్ సంఘం నేతలు ధన్యవాదాలు తెలిపారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో, వైకల్యాన్ని ఎదిరించి విద్యార్థులంతా ఉత్తీర్ణులు కావటం అభినందనీయమని, ఇతర విద్యార్థులకు వీరు ఆదర్శమన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని పరిశీలించిన ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గ. ప్రాంతంలోని గొల్లపల్లి గ్రామ శివారులో సర్వేనెంబర్ 126 విస్తీర్ణం20 ఎకరాలలో. 240 కోట్లతో త్వరలో నిర్మితమవుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని పరిశీలించిన ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఈ ఈ రామ చంద్ర డి ఈ రాము , సర్వేయర్ రాజన్న ఆర్ఐ రాములు , సర్వేర్ అసిస్టెంట్ ఆశప్ప కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి కుమార్, మొహమ్మద్ ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## 139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం.మేడే విజయవంతం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం. 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కృష్ణ మండల కేంద్రంలోని చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు జెండాను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు ఆవిష్కరించడం జరిగింది .కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం 10-16 గంటల పని దినం ఉంటే దానిని తగ్గించుకునేందుకు జరిగిన పోరాటంలో ప్రాణాలను సైతం త్యాగం చేశారు ఆనాటి మన పోరాట యోధులు త్యాగాలతో కార్మిక వర్గం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి సాధించుకున్న హక్కులన్నిటిని నేడు పాలకవర్గాలు అరించి వేస్తున్నారని విమర్శించారు. ఎంతో కొంత కార్మిక వర్గానికి మేలు కల్గించే 29 కార్మిక చట్టాలన్నీ సవరించి నాలుగు కార్మిక కోడ్లు యజమానులకు ప్రభుత్వాలకు అనుకూలంగా తీసుకొస్తున్నారని విమర్శించారు. కనుక కార్మికులను బానిసత్వంలోకి నెట్టె నాలుగు కార్మిక కోడ్లను కార్మిక వర్గం ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మే డే స్ఫూర్తిని ముందుకు తీసుకొని పోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు మల్లమ్మ అంజమ్మ గంగమ్మ లీలావతి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సి.నాగు, బాబు, వెంకటేష్ ,అజయ్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సుమంగళ ,శోభ ,సుమిత్ర ,గౌరమ్మ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే, నర్సింలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బోల్ల,దేవప్ప తదితరులు పాల్గొనారు

## తెలంగాణా బోనాల జాతరకు ముహూర్తం ఫిక్స్



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే1

తెలంగాణా బోనాల జాతరకు ముహూర్తం ఫిక్స్ . చారిత్రక గోల్కొండ బోనాలతో పాటు పాతబస్తీ లాల్‌దర్వాజా బోనాలు, సికింద్రాబాద్ బోనాల తేదీలను కూడా ప్రకటించారు.మరో రెండు నెలల్లో ఈ బోనాల సంబరాలు మొదలు కానున్నాయి. తెలంగాణ ప్రజలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునే పండుగల్లో బోనాలు ఒకటి.రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగ తేదీలను పరిశీలిస్తే.. చారిత్రక గోల్కొండ కోట శ్రీజగదాంబిక అమ్మవారి బోనాలు జూన్ 26వ తేదీన ప్రారంభమై జూలై 24వ తేదీతో ముగుస్తాయి. ఇక సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు జూలై 13న, లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాలు జూలై 20న జరగనున్నాయి. గతేడాది గోల్కొండ బోనాలలో 25 లక్షల మంది భక్తులు పాల్గొనగా, ఈసారి ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.జూన్ 26వ తేదీ గురువారం మొదటి బోనం, 29వ తేదీ ఆదివారం రెండవ బోనం, జూలై 3వ తేదీ గురువారం మూడవ బోనం, 6వ తేదీ ఆదివారం నాల్గవ బోనం, 10వ తేదీ గురువారం ఐదవ బోనం, 13వ తేదీ ఆదివారం ఆరవ బోనం, 17వ తేదీ గురువారం ఏడవ బోనం, 20వ తేదీ ఆదివారం 8వ బోనం, 24వ తేదీ గురువారం 9వ బోనం నిర్వహించనున్నారు.

## మోడీ సభకు ఆహ్వానంలో దళితులపై వివక్ష

నివాస్ న్యూస్ ప్రతినిధి

తుళ్లూరు : ప్రధాని మోడీ సభకు రావాలంటూ రాజధాని గ్రామాల్లో ఆహ్వాన పత్రికలను అందజేయడంలో దళితుల పట్ల వివక్ష ప్రదర్శించడం సరికాదని కెవిపిఎస్ రాజధాని డివిజన్ కార్యదర్శి జె.నవీన్ ప్రకాష్ అన్నారు. గురువారం తుళ్లూరులో ఆయన మాట్లాడుతూ రాజధాని 29 గ్రామాల్లో రైతులను మోడీ సభకు రావాలని ఆహ్వానిస్తూ వెలుగు, పంచాయతి, సచివాలయం సిబ్బందితో పాటు కొంతమంది రైతులు, మహిళలు ఆహ్వాన పత్రికలు అందజేశారని ఆయన చెప్పారు. కొంతమంది ఇళ్లకు వెళ్లి బొట్టుపెట్టి, గౌరవ ప్రదంగా ఆహ్వాన పత్రికను చేతిలో పెట్టి మరీ ఆహ్వానించారని, దళితుల విషయంలో మాత్రం అవమానకరంగా వ్యవహరించారని మండిపడ్డారు. దళితుల ఇళ్ల బయటి గేటులోంచి ఆహ్వాన పత్రికను విసిరేసి పోయారని, ఇది దళితుల పట్ల చిన్న చూపు కాదా? అని ప్రశ్నించారు. ఈ చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.

## పది రోజుల క్రితం మరణించిన బాలిక పదవ తరగతిలో స్కూల్ ఫస్ట్



రాజన్న సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ మే2

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ఆకుల నాగచైతన్య (15) అనే బాలిక అదే గ్రామంలో ప్రభుత్వ హై స్కూల్లో చదువుతుంది ఏప్రిల్ 17న అనారోగ్యంతో నాగచైతన్య మరణించింది, బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 510 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్ గా నిలిచింది ఈ విషయం తెలుసుకుని బాలిక తల్లిదండ్రులు కన్నీటిపర్యంతం అయ్యారు

## కన్న తల్లిని అడవిలోకి తీసుకెళ్లి మెడలోని ఆభరణాలు తీసుకొని వదిలేసిన కూతురు



జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ మే 1

తిండీతిప్పలు లేక రెండురోజులు అడవిలోనే తిరిగిన వృద్ధురాలు జగిత్యాల - ఇస్లాంపుర వీధిలో ఉండే బుధవ్వకు ఈశ్వరీ అనే కూతురు ఉంది అయితే రెండురోజుల క్రితం తల్లిని స్థానిక అడవిలోకి తీసుకెళ్లిన ఆమె మెడలోని ఆభరణాలు తీసుకొని పరారైన కూతురు నిన్న ఆమెను గమనించి జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చిన కొందరు యువకులు బుధవ్వను ఆసుపత్రికి తరలించిన పోలీసులు

## ఎల్ఆర్ఎస్ గడువు మరో 3 రోజులు పెంపు




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్ర మే 1

హైదరాబాద్ లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్( ఎల్ఆర్ఎస్) గడువును మరో 3 రోజులు పొడిగిస్తూ మున్సిపల్ శాఖ సెక్రటరీ టీకే శ్రీదేవి మోమో జారీ చేశారు. 25 శాతం రాయితీతో ఈ నెల 3 వరకు ఫీజు చెల్లించేందుకు గడువు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు, గ్రామ పంచాయతీల్లో కలిపి మొత్తం 25 లక్షల వరకు అప్లికేషన్లు రాగా.. ఇప్పటి వరకు 5 లక్షల మందిలోపే ఫీజు చెల్లించారు. రూ. 2 వేల కోట్లలోపే ఫీజు వసూలు అయింది. ప్రభుత్వం మాత్రం రూ. 10 వేల కోట్లు వసూలు అవుతుందని అంచనా వేసింది.

## బీఆర్ఎస్ కార్యకర్త కుమారుడి వివాహానికి హాజరైన కేసీఆర్ దంపతులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 1

బీఆర్ఎస్ కార్యకర్త, ఎర్రవెల్లి మాజీ ఎంపీటీసీ పెద్దోళ్ల భాగ్యమ్మ వెంకటయ్య యాదవ్‌ల కుమారుడు విష్ణువర్ధన్ వివాహానికి హాజరైన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, శోభమ్మ దంపతులు

## పది పరీక్షల్లో మక్తల్ ప్రాంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల హవా

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ అభినందనీయం పదోతరగతి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే, ఇతర నేతలు గతంలో పది ఫలితాల్లో అట్టడుగున ఉండే మక్తల్ ప్రాంతం ఈసారి 100% ఉత్తీర్ణత శాతం సాధించడం అభినందనీయం మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అద్భుత ఫలితాలు సాధించారని, ఇందులో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి చూపిన ప్రత్యేక చొరవ అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ కట్టా సురేష్ గుప్తా, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ రవికుమార్ తెలిపారు. గురువారం కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థిలకు క్యూఆర్ కోడ్ తో కూడిన ప్రత్యేకంగా ముద్రించబడిన నోట్ బుక్కులను పంపిణీ చేశారని, పరీక్షల సమయంలో 10వ తరగతి విద్యార్థులకు ఈ నోట్ పుస్తకాలు ఎంతగానో ఉపకరించాయని అన్నారు. దీంతోపాటు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా ఇటు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సైతం ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా వారికి సూచనలు సలహాలు అందించి, విద్యార్థులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వారిపై ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అన్ని చర్యలు ఎమ్మెల్యే చేపట్టారని కొనియాడారు. గతంలో ఎన్నడూ లేనంతగా ప్రతిపరీక్షల్లో విద్యార్థులు ఏకంగా 100% ఉత్తీర్ణత సాధించడంతోపాటు, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చాలామంది విద్యార్థులు 500 పైగా మార్కులు ఎక్కువమంది సాధించడాన్ని స్వాగతించారు. గతంలో 10 పరీక్షల ఫలితాల్లో



అట్టడుగు స్థాయిలో ఉండే మక్తల్ ప్రాంతం... అద్భుత విజయాలను సాధించి ఇటు ప్రభుత్వ ఉపాధ్యాయుల శ్రమ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలతో సాధ్యమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సైతం ఇటు పుస్తకాల పంపిణీ తో పాటు ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేస్తూ.. ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు వాటి పర్యవేక్షణను గమనిస్తున్నారని, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది వచ్చినా వాటిని పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన బోధన ఇతర సదుపాయాలను అందిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మక్తల్ నియోజకవర్గం ను విద్యలో రాష్ట్రంలోనే అత్యుత్తమ స్థాయిలో నిలబెట్టేందుకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషి చేస్తున్నారని, ఆయనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సాయి ఫైనాన్స్ శీను, బోయ వెంకటేష్ ,రవికుమార్, ఫయాజ్ ,సురేష్ ,శేఖర్, నరసింహ, పి లక్ష్మన్న, రాములు అశోక్ గౌడ్, ఆనంద్, లక్ష్మన్న కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పసుపులేటి సరస్ కుమార్ జన్మదిన వేడుకలు...





కడప జిల్లా మే 01,నివాస్ న్యూస్ ప్రతినిధి:- ఉమ్మడి కడప జిల్లా, కడప పట్టణం శ్రీ విజయ సేవ సమితి గురువారం నాడు సరస్ కుమార్ జన్మదిన వేడుకలు తన తండ్రి పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు,నిరాశ్రయులు మధ్యలో జన్మదిన వేడుకలు చెప్పట్టినారు.నిరాశ్రయులు అందరికి కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టినారు. శ్రీ విజయ సేవ సమితి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సరస్ కుమార్ తన తండ్రి పసుపులేటి పవన్ కుమార్ ఏదరికో పేద ప్రజలకి ఇంటి పెద్దా కొడుకుగా వారికీ అన్ని విధాలుగా సహాయాలు చేస్తూ గత 44 సంవత్సరాలు నుండి పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టు ని స్థాపించి కడప జిల్లా ప్రజల ఆరాధ్య దేవుడిగా పూజిస్తారు ఎవ్వరికి ఏ సహాయం అవసరం వచ్చినా ఈ ఇంటి తలుపు తట్టితే అంత మంచి జరుగుతుంది అని నమ్ముతారు అంతే కాదు ఇతను చేసే పుణ్య కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు అక్కడ ప్రజలు చరిత్రలు చరిత్రలుగా చెప్పుకుంటారు. ఇలా ఎంతో మందికి చేసిన కార్యక్రమాలు గురించి చెప్పుకుంటున్నారు చెప్పుకోవడం కూడా చరిత్ర మిమల్ని ఎవరితో పోల్చలేం ఒక్క పోలికతో సరి పెట్టలేను చెద పురుగులతో నిండిన ఈ స్వార్ధపు సమాజం లో నిస్వార్ధంగా ఉన్నా నువ్వు నిలువెత్తు నిదర్శనం మాకు తొడబుట్టిన వాళ్లనే కనీసం పలకరించని ఈ మనుషుల మధ్యలో ఆప్యాయతతో ప్రేమగా మెదిలే మీరంటే ఇష్టం ఉండని వారు ఉంటారా అని నేననుకోవటం లేదు మీ సమాజంలో జరుగుతున్న ఎన్నో మంచి చెడు విషయాలను ప్రపంచానికి చాటి చెప్పి ఎంతో మందికి అనేక విధాలుగా సహాయ పడుతున్నారు సరస్ కుమార్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషం గా ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరి ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుణ్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము నాన్న లాగానే సరస్ కుమార్ కూడా ప్రజలకి సేవ చేయాలనీ మేము ఆ దేవా దేవుడిని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమం లో పసుపులేటి వినోద్ పసుపులేటి శ్రీనివాసులు షేక్ అలీ శామీర్ బాషా బండారు సురేంద్ర చిన్న వీరయ్య పసుపులేటి శ్రీనివాసులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు....

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బంధుమిత్రులు కార్పొరేటర్ సునీల్ .రవి నాయక్, జర్నలిస్ట్ పల్లవి రాజు నాయక్,







హనుమకొండ జిల్లా మే 1 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హనుమకొండ జిల్లా పి జి ఆర్ పొద్దుటూరు ఫంక్షన్ హాల్ లో ఈ రోజు లావుడియా సరిత గణపతి, కూతురు నందిని అజ్మీర శకుంతల చందు నాయక్, కుమారుడు అరవింద్, మ్యారేజ్ లో పాల్గొని నూతన వధువు వరులను ఆశీర్వదించిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ లావుడియా పల్లవి రాజు నాయక్, రెండో డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ ,కార్పొరేటర్ సునీల్ డి.ఎస్.పి పెద్దన కుమార్ జాయింట్ కలెక్టర్ రిటైర్డ్ మోహన్ లాల్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అజ్మీర శ్రీరామ్ నాయక్ లావుడియా తారాబాయి జ్యోతి, బాలు నాయక్, శారద, రాము నాయక్,చాందీ,దాసు నాయక్,సరోజన విజయ,రఘురాం లావుడియా వనిత గోవర్ధన్,విజయ,హేమ నాయక్ శ్రీ విద్యా శ్రీకాంత్,పల్లవి రాజు నాయక్,జీవన శ్రీ సెహ్వాగ్,సరిత,గణపతి పృధ్వి,సురేష్,సునీత సునీల్,హర్షవర్ధన్,రితిక కల్పన, గోపాల్ నాయక్ రేవంత్,సిద్దు,కవిత జైపాల్, వర్షిత్,వర్షిని కుమారి,రాజు నాయక్ సుహాసన,సుజాత, ఉదయ్ సింగ్, రక్షిత్, అశ్విత,సంధ్య, సందీప్ శన్విక్,సహస్త్ర,సరిత, జల్ సింగ్ ,వర్షిని, మమత,సంతోష్, అజ్మీర ఆనంద, రవి నాయక్,హాట్కర్ రజిత, రాజన్న,అక్షిత,మాలోత్ సునీత,హనుమంతు, వేణు,కిరణ్, కోర్ర భారతి, ధరమ్ సింగ్ అఖిల, రాహుల్,పోరిక రాజన్న,రవి,భుక్య చరణ్, శిరీష,రాందాస్, పీకి,జగన్,నవీన్, జైపాల్ నాయక్, జవహర్ లాల్, అజ్మీర వసంత,చీమన్ నాయక్ సరిత, సజన్ నాయక్ లత వెంకటేష్,,సుజాత గులాబ్ సింగ్ వనిత రవినాథ్ ధరణి సోని రాజేష్ వెంకటేష్ అనిల్ పృధ్వి సురేష్ కళ్యాణ్ రాందాస్ శిరీష లావణ్య చరణ్ సింగ్ దీపిక రాజేష్ కైక బాయ్ రాధిక బాలు రాజన్న రవి రేణుక రమేష్ సునీత కేబి చంద్రభాను మంజుల చందు నాయక్ నారాయణ సింగ్ రామ్ లాల్ భూక్య శ్రవణ్ కుమార్ సునీల్ శంకర్ మోహన్ సుమన్ బిక్షపతి మొదలైన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బంధుమిత్రులు.

# భారత్ ఆర్మీ ఏ క్షణంలోనైనా పాక్‌పై దాడి .. సర్వసన్నద్ధమవుతున్న భారత్!

**అమెరికా, చైనా సహా పలు దేశాలకు పరిస్థితిని వివరించిన విదేశాంగ శాఖ**
**పీ5 దేశాలతో జైశంకర్ చర్చలు**
**తాలిబాన్ కూడా మనవైపే..**
**సీసీఎస్ భేటీలో సైనిక సన్నద్ధతపై ప్రధాని సమీక్ష**
**కీలక విన్యాసాలు ప్రారంభించిన త్రివిధ దళాలు**
**జాతీయ భద్రతా సలహా బోర్డు పునర్వ్యవస్థీకరణ**
**చైర్మన్‌గా 'రా' మాజీ చీఫ్ అలోక్ జోషి**
**తెలుగు అధికారి వెంకటేశ్ వర్మకూ స్థానం**
**మాపై నేడో, రేపో సైనిక దాడి**
**మా దగ్గర విశ్వసనీయ సమాచారం ఉంది**
**దాడి చేస్తే భారత్‌కు మూల్యం తప్పదు**
**లపాకిస్థాన్ సమాచార మంత్రి తరార్ వ్యాఖ్య**

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 1

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పేందుకు భారత్ సిద్ధమవుతోందా? ఏ క్షణంలోనైనా పాక్‌పై విరుచుకుపడేందుకు సన్నద్ధమవుతోందా? దాయాదికి గట్టి గుణపాఠం నేర్పనుందా? పహల్గాం ఉగ్రదాడికి బదులు తీర్చుకోనుందా? అంటే.. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని చూస్తే అవుననే సమాధానం వస్తుంది. పాకిస్థాన్ కూడా తమపై నేడో రేపో దాడి జరగడం తథ్యమని భావిస్తోంది. కాగా, 2018 నుంచీ పెద్దగా పనిలేకుండా ఉన్న జాతీయ భద్రతా సలహా బోర్డును మోదీ సర్కారు తాజాగా పునర్వ్యవస్థీకరించింది. 'రా' మాజీ చీఫ్‌ను చైర్మన్‌గా, ఆరుగురు కీలక అధికారులను సభ్యులుగా నియమించింది. పాక్ సీమాంతర ఉగ్రవాదం గురించి చాటిచెప్పడంతోపాటు తాము తీసుకోబోయే చర్యలను వివరించేందుకు భారత్ జీ-20, గ ల్ఫ్ దేశాలతో సహా ఇప్పటికే 25 ప్రధాన దేశాలను సంప్రదించింది. పాకిస్థాన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తాలిబాన్‌ను కూడా విశ్వాసంలోకి తీసుకున్నట్లు సమాచారం. పహల్గాం ఉగ్రదాడిని తాలిబాన్ తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే. ఖైబర్ పఖ్తున్‌ఖ్వాలో పాకిస్థాన్ ఇప్పటికే తాలిబాన్ తిరుగుబాటును ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో భారత విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి ఆనంద్ ప్రకాశ్ నేతృత్వంలో భారత ప్రతిని?ధులు కాబూల్ చేరుకుని తాలిబాన్ విదేశాంగ మంత్రితో చర్చలు జరిపారు. తాజాగా కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ స్వయంగా పీ5 దేశాలైన అమెరికా, చైనా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రులతో మాట్లాడారు. మరోవైపు బుధవారం రెండోసారి జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో ప్రధాని మోదీ త్రివిధ దళాల సన్నద్ధతపై సమీక్షించారు. త్రివిధ దళాలు ఇప్పటికే కీలక విన్యాసాలు ప్రారంభించాయని అధికారులు ప్రధానికి వివరించినట్లు తెలిసింది. భారత వైమానిక దళం 'అక్రమణ్' పేరుతో నేలపై, పర్వతాలపై దాడులు జరిపేందుకు విన్యాసాలు ప్రారంభించగా, ఆర్మీ నైరుతి కమాండ్ తమ దళాలకు ఆయుధాల ప్రయోగంలో శిక్షణను ముమ్మరం చేసింది.

పాక్ కాల్పులు భారత్ ఎదురుకాల్పులు

జమ్మూకశ్మీరులోని పరగవాల్ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వద్ద నిబంధనలను ఉల్లంఘించి బుధవారం పాక్ దళాలు కాల్పులు జరిపాయి. వారికి మన సైన్యం ఎదురు కాల్పులతో దీటైన జవాబిచ్చింది. మరోవైపు సింధు జలాల ఒప్పందం రద్దును అమలు చేసే విషయమై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ బుధవారం రాత్రి కీలక చర్చలు జరిపారు.

జాతీయ భద్రతా సలహా బోర్డు

భారతదేశ రక్షణ పరిస్థితిని విశ్లేషించి, ఎప్పటికప్పుడు సిఫారసులు చేసేందుకుగాను జాతీయ భద్రతా సలహా బోర్డును పునర్వ్యవస్థీకరించారు. దీనికి చైర్మన్‌గా రా మాజీ చీఫ్ అలోక్ జోషిని నియమించారు. ఈ బోర్డులో ముగ్గురు సైనిక నేపథ్యం, ఇద్దరు పోలీసు నేపథ్యం, ఒకరు విదేశాంగ వ్యవహారాల నేపథ్యం కలిగిన వారు ఉన్నారు. సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, వెస్టర్న్ ఎయిర్ మాజీ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ రేర్ అడ్మిరల్ మాంటీ ఖన్నా, మాజీ ఐపీఎస్ అధిరులు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, విదేశాంగ శాఖ మాజీ అధికారి బి.వెంకటేశ్ వర్మ వీరిలో ఉన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన



మాజీ ఐఎఫ్ఎస్ అధికారి వెంకటేశ్ వర్మ హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో, నిజాం కాలేజీలో చదివారు. 1988 బ్యాచ్ అధికారి అయిన వర్మ.. రష్యా, చైనా దేశాలకు రాయబారిగా పనిచేశారు. భారత్-అమెరికా అణు ఒప్పందంలో కీలక పాత్ర పోషించారు. పాకిస్థాన్‌పై తదుపరి దశ ఆంక్షలు, దాడులపై ఈ బోర్డు సలహాలు ఇవ్వనుంది.

మన గగనతలం బంద్

లపాకిస్థాన్‌కు చెందిన అన్ని రకాల విమానాలకు గగనతలాన్ని మూసివేస్తూ భారత్ బుధవారం నిర్ణయం తీసుకుంది. పాక్ ఇప్పటికే భారత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేసింది. తాజాగా భారత్ ఆ చర్య తీసుకుంది. దీనితో పాక్ నుంచి దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలకు వెళ్లే విమానాలు.. చైనా లేదా శ్రీలంక మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సిందే. ఇప్పటికే ఆర్థికంగా కుదేలైన పాక్ విమానయాన సంస్థలకు దీనితో మరింత దెబ్బతగలడం ఖాయమని నిపుణులు చెబుతున్నారు.

786 పాకిస్థాన్‌కు.. 1,465మంది భారత్‌కు

పాకిస్థానీల వీసాల రద్దు నిర్ణయం తర్వాత భారతదేశం నుంచి 786 మంది పాక్ దేశస్థులు వెళ్లిపోయారు. వీరిలో దౌత్యవేత్తలు, వారి కుటుంబసభ్యులు, సిబ్బంది కూడా ఉన్నారు. వీరితో పాటు పాక్ వీసా కలిగి ఉన్న 8 మంది భారతీయులు కూడా వెళ్లిపోయారు. మరోవైపు, పాకిస్థాన్ నుంచి 1,465 మంది ఇండియాకు వచ్చారు.

ఆలస్యం చేయొద్దు రాహుల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 పహల్గాంలో 28 మంది పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రమూక భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ దాడికి బాధ్యులైన వారిపై ఆలస్యం చేయకుండా ప్రధాని మోదీ కఠిన చర్యలు తీసుకోవాలని.. తద్వారా ఇలాంటి మూర?పు చేష్టలకు పాల్పడితే భారత్ ఎంతమాత్రం ఉపేక్షించదనే గట్టి సందేశాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు. పహల్గాం ఘటనలో ప్రభుత్వం తీసుకోబోయే చర్యలకు తమ నుంచి వందశాతం మద్దతు ఉంటుందని రాహుల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# నేడు 139వ మేడే! ఈ సందర్భంగా కార్మిక సంఘాల, శ్రామికవర్గ సంస్థల ఆర్గనైజర్లకు, కార్యకర్తలకు ఓ విజ్ఞప్తి చేయాలని అనిపించింది

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 1




పెట్టుబడిదారీ వర్గ ప్రయోజనాల కోసం, ముఖ్యంగా భారతదేశ ఆర్థిక, రాజకీయ, సాంఘిక వ్యవస్థల్ని శాసించే స్థాయికి చేరిన కార్పొరేట్ వ్యవస్థ కోసం కార్మికవర్గం పై నాలుగు లేబర్ కోడ్లతో తీవ్ర దాడికి దిగబోతున్న కాలమిది. ఆఖరికి ఎనిమిది గంటల పని దినం మీద కూడా ఓ క్రూరదాడికి దిగనున్న కాలమిది. మన బలగం పెంచుకునే వ్యూహాలు రూపొందించుకునే కాలమిది. ముున్ముందు మన భుజస్కాందాలపై బరువు బాధ్యతలు చాలా వున్నాయి. యాంత్రిక పని పద్ధతుల వల్ల, మన సాంప్రదాయ రాజకీయ భాష వల్ల, మేడే అమర సందేశాన్ని శ్రామిక జనం వద్దకు ఒకవేళ శక్తివంతంగా మనం తీసుకెళ్లలేక పోయిఉంటే ఆ నష్టం తిరిగి రాదు. గతించిన కాలం తిరిగి రాదు. అలా కోల్పోయిన నష్టాలను గూర్చి ఆలోచించడం వల్ల ఫలితం లేదు. రానున్న కాలాన్ని సద్వినియోగం చేసుకుందాం. ప్రధానంగా ఎనిమిది గంటల పని దినం కోసం సాగిన పోరాట ఫలితమే మేడేగా చెప్పడంలో నిజం వుంది. కానీ అది కేవలం పని గంటల కోసం సాగిన పోరాట ఫలితమని చెబితే న్యాయం కాదు. ఒకవేళ అలా చెబితే, ఆ పోరాటానికి నాయకత్వం వహించి ఉరికంభం ఎక్కిన మేడే యోధులకు న్యాయం చేయలేము. రోజులో ఉండేది ఇరవై నాలుగు గంటలు కదా! ఎనిమిది గంటల వరకు పరిమితమై నాటి మేడే యోధ కార్మికవర్గం మాట్లాడలేదు. మిగిలిన 16 గంటల గూర్చి కూడా ఆ త్యాగధనులు గొంతెత్తి మాట్లాడారు. వాళ్ళు బూర్జువా కోర్టుల్లో సాగే బూటకపు విచారణలో కూడా మరో 16 గంటల గూర్చి కూడా గళం విప్పి గర్జించారు. ఉరితీయబడ్డ నాటి మేడే అమర వీరుల శిరస్సులు ఉరికంభం పై వినిపించిన ఆఖరి మాటల్ని మరువవద్దు. 24 గంటల సమయాన్ని మూడు సమ భాగాలుగా పంపిణీ చేసే ప్రాతిపదికన మాత్రమే వారు ఎనిమిది గంటల పని దినం గూర్చి మాట్లాడారని మనం మరిచిపోరాదు. వాళ్ళ అమరవాణిని విస్మరించే హక్కు మనకు లేదు. విశ్రాంతి కోసం ఎనిమిది గంటలు, వినోదం కోసం ఎనిమిది గంటలు, పని కోసం ఎనిమిది గంటలు విభజన జరగాలని వాళ్ళు నినదించారు. వాళ్ళు దినవిభజన చేశారు. విశ్రాంతిదినం, వినోదదినం, పనిదినంగా విభజించారు. నాడు చికాగో, డెట్రాయిట్, ఫిలడెల్ఫీయా వీధుల్లో లక్షల కార్మికుల గొంతులు ఈ నినాదాల్ని ఇచ్చారు. మిగిలిన రెండు దినాలు లేకుండా ఒక్క పనిదినం ఉండడానికి అవకాశం లేదు. ప్రకృతి పరంగా మనిషి నిద్రకు ఎనిమిది గంటలు విధిగా అవసరం. నాగరిక సమాజంలో మనిషికి కుటుంబాలతో వినోదంగా గడపడానికి మరో ఎనిమిది గంటలు కూడా అవసరమే పెట్టుబడిదారీ వర్గం కోసం పని చేయడానికి ఎనిమిది గంటలు అవసరం. మొదటిది, శారీరకంగా ఆరోగ్యాంగా జీవించడం కోసం. రెండవది, మానసికంగా, వైజ్ఞానికంగా, ఆనందంగా, ఆహ్లాదంగా జీవించడం కోసం.

మూడవది పొట్ట పోషణ కోసం.

మనిషి, పశువు ఒకటి కాదు. అడవి జంతువు పుష్కళంగా నిద్రిస్తాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ శ్రామికుల్ని ఎనిమిది గంటలు కాదు కదా, ఐదారు గంటలు కూడా నిద్రపోనివ్వలేదు. నాడు మొదటి ఎనిమిది గంటల నిద్రే పోనివ్వని వ్యవస్థ, రెండవ రకం ఎనిమిది గంటలకు అనుమతి ఎందుకు ఇస్తుంది? ఆ దుర్భర పరిస్థితులలో మేడే పోరాటం తలెత్తి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించింది. ఎనిమిది గంటల పని దినం అమలు జరిగితే, అది దానికే పరిమితం కాదు. ఎనిమిది గంటల నిద్రాదినం, ఎనిమిది గంటల వినోదదినం కూడా ఆటోమేటిక్‌గా అమలు జరగడానికి ప్రాతిపదిక వున్నట్లే! రోజుకు ఎనిమిది గంటల పనిదినం హక్కుతో పాటు వారానికో రోజు శెలవు దినం హక్కు కూడా మేడే పోరాట ఫలితమే. వాటికి నేడు ప్రమాదం ఏర్పడింది. వారానికి 72 గంటల పని చేయాలని ఒక కార్పొరేట్ ప్రతినిధి వాగుతాడు. మరో కార్పొరేట్ కంపెనీ ప్రతినిధి 90 గంటల పని చేయాలని కూస్తాడు. నిజానికి గత తరాల శ్రామికవర్గ శ్రమశక్తి ఫలితం నుండి కనుగొన్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన ఫలితాలు నేటి తరం శ్రామికవర్గానికి దక్కాల్సి వుంది. కానీ గతంలో శారీరక శ్రమ భారాన్ని తగ్గించిన యాంత్రీకరణ, ఆధునికీకరణల ఫలితం శారీరక శ్రామికవర్గానికి దక్కనివ్వలేదు. నేడు కృత్రిమ మేధ తో తగ్గించనున్న మేధోశ్రమ ఫలితం మేధో ఉద్యోగ వర్గాలకు దక్కనివ్వడం లేదు. వాటి వెలుగులో నిజానికి జీతాభత్యాల పై ప్రభావం పడకుండా, పని గంటలు తగ్గించాల్సిన ఆవశ్యకత వుంది. ఐనా పని గంటల్ని పెంచడానికి పెట్టుబడిదారీ వర్గం కొత్త దాడికి దిగబోతోంది. పనిగంటలు పెరిగితే, మిగిలిన రెండు దినాల వ్యవధి తగ్గుతుంది. నిద్ర తగ్గితే ఆరోగ్యం దెబ్బ తింటుంది. వినోదదినం తగ్గితే కుటుంబంతో గడిపే సావకాశాన్ని కార్మికవర్గం కోల్పోతుంది. అంటే పిల్లలతో గడిపే కాలాన్ని కోత పెట్టాలి. ఇరుగు పొరుగుతో గడిపే కాలంలో కోత పెట్టాలి. ఇంట్లో గడిపే కాలంలో కోత పెట్టాలి. ఇంటి పనుల్లో సహకరించే కాలంలో కోత పెట్టాలి. దిన పత్రికల చదువు కోసం, టీవీల వీక్షణ కోసం వినియోగించే కాలంలో కోత పెట్టాలి. ఆచరణలో అదో మానసిక అస్థిరతకు దారితీస్తుంది. శ్రామికవర్గ కుటుంబాలు మానసిక సంక్షోభంలో చిక్కుతాయి. వారిని శారీరక, మానసిక వ్యాధులు చుట్టుముట్టి తీవ్ర సాంఘిక కల్లోలాన్ని సృష్టిస్తాయి. ఈ వాస్తవ పరిస్థితుల్ని మన కార్మిక సంస్థల కార్యకర్తలు, ఆర్గనైజర్లు కార్మికవర్గానికి సరళంగా అర్థమయ్యే భాషలో మేడే సందర్భంగా వివరిద్దాం. కార్మికుల భార్యాబిడ్డల్ని కూడా ఆలోచింపజేసే భాషలో మాట్లాడదాం. వారినే కాకుండా మనం పౌర సమాజాన్ని కూడా ఆలోచింపజేసే విధంగా మాట్లాడదాం. ఈ మేడే సందర్భంగా వివిధ కార్మిక సంఘాలు వివిధ పిలుపుల్ని ఇచ్చి ఉండొచ్చు. దాదాపు అన్ని కార్మిక సంస్థలు లేబర్ కోడ్ల వ్యతిరేక పిలుపు ఇచ్చాయి. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, స్కీం తదితర వర్గాల సర్వీసుల క్రమబద్దీకరణ, ఇంకా ప్రైవేటీకరణ వ్యతిరేక పిలుపులు ఏవైనా ఇచ్చి ఉండొచ్చు. ఈ అన్నింటా పూసల్లో దారంలా బడా కార్పొరేట్ వ్యవస్థ శ్రమశక్తిని మరింత కొల్లగొట్టే లక్ష్యంతో పని గంటల్ని కోత పెట్టనుంది. ఈ ప్రమాదం తీవ్రంగా ముంచుకోచ్చే కాలంలో మేడే పోరాట లక్ష్యాలను మనం సరిగ్గా అర్థం చేసుకుందాం. మనం అర్థం చేసుకున్న భావాన్ని శ్రామిక వర్గానికి తేలిగ్గా అర్థమయ్యేలా భాషలో మాట్లాడే ప్రయత్నం చేద్దాం. తద్వారానే భావాల్ని భౌతిక శక్తిగా మార్చగలం. ఈ మేడే నుండే ప్రారంభిద్దాం.

# ఆక్స్‌ఫర్డ్ నుండి కేటీఆర్ కు పిలుపు



హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 01

ప్రముఖ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుండి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆహ్వానం ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్-2025లో ప్రసంగించాలని కేటీఆర్‌కు ఆహ్వానం పంపిన ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్

# పెదగంట్యాడ ఏఐటియుసి కమిటీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు



గాజువాక, నివాస్ న్యూస్ మే 1

139వ మే డే ఉత్సవాల పురస్కరించుకొని పెదగంట్యాడ నిర్వాసిత కాలనీలో విశాఖ స్టీల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి పెదగంట్యాడ సమితి ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. పెదగంట్యాడ ఏఐటీయుసి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ జె స్థాలిన్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా వర్కింగ్ ప్రెసిడెంట్ మసేన్ రావు స్వహస్తాలు మీదగా జెండా ఆవిష్కరించారు. ఉత్సవాల పురస్కరించుకొని నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని అణగదొక్కే విధంగా కార్మిక వ్యతిరేక చట్టాలను ప్రవేశపెడుతుందని, వాటికి అనుగుణంగా కార్మిక వర్గం నడుం బిగించి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే విధంగా యావత్ భారత కార్మిక వర్గం అంత ఏకం కావాలని పిలుపునిచ్చారు. నందికి తాతారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా చీకటి శ్రీనివాసరావుతోపాటు పెదగంట్యాడ సిడబ్ల్యూసి సెక్రెటరీ ఉరుకూటి రమణయ్య ఏఐటియుసి కో ఆర్డినేట్ కమిటీ సభ్యులు నంబారు సింహాద్రి, ధర్మాల అప్పలరెడ్డి, సిడబ్ల్యూసి ట్రెజరర్ నందికి చిన్నారావు,ఎల్లేటి శ్రీను, పూతి పైడిరెడ్డి, మొల్లి అప్పలరాజు, వియ్యపు ప్రసాదు అధిక సంఖ్యలో ఏఐటియుసి కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దశ దిన కర్మలకు హాజరైన యువనేత కుంజా సూర్య



మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి మే1 గురువారంరోజు మంగపేట మండలం నర్సింహాసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ముడిగా రాములు అనారోగ్యం తో మరణించగా ఆయన దశ దిన కర్మలకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబానికి ప్రఘాఢ సానుబూతి తెలిపి వారి కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువనాయకుడు కుంజా సూర్య కార్యక్రమములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ,రాష్ట్ర ఆర్.టి.ఏ.డైరెక్టర్ వసంత శ్రీనివాస్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుమన్ రెడ్డి,జిల్లా ప్రచార కమిటీ పూజారి సురేందర్ బాబు,జిల్లా హ్యూమన్ రైట్స్ / ఆర్టిఐచైర్మెన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లు తుడి భగవాన్ రెడ్డి, మసిరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజలెన్స్ మెంబర్ మురుకుట్ల నరేందర్,బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావ్,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి,మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెస్సిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,యస్సి సెల్ మండల అధ్యక్షులు పల్లికొండ యాదగిరి,గ్రామ కమిటీ అధ్యక్షులు తాతినేని హరికృష్ణ,జిల్లా నాయకులు,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకురాళ్లు,తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరై నూతన వధువుని ఆశీర్వదించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య



మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 1

గురువారం రోజున మంగపేట మండలం తక్కెల్లా గూడెం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య సోదరుడు ముసలయ్య కుమార్తె వివాహానికి ముఖ్య అతిథిగా హాజరై నవ వధువుని ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి - స్త్రీ శిశు సంక్షేమ మంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ - యువనాయకుడు కుంజా సూర్య ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ,రాష్ట్ర ఆర్.టి.ఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుమన్ రెడ్డి,జిల్లా ప్రచార కమిటీ పూజారి సురేందర్ బాబు,జిల్లా హ్యూమన్ రైట్స్ %ఆ తీఐ% చైర్మెన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లు తుడి భగవాన్ రెడ్డి, మసిరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజలెన్స్ మెంబర్ మురుకుట్ల నరేందర్,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి,మండల వర్కింగ్ ప్రెస్సిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,యస్సి సెల్ మండల అధ్యక్షులు పల్లికొండ యాదగిరి,రాజారత్నం,జిల్లా నాయకులు,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకురాళ్లు,తదితరులు పాల్గొన్నారు

# బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

నివాస్ న్యూస్ ప్రతినిధి

రాచర్ల : రాచర్ల మండలం యడవల్లి గ్రామంలో గురు వారం బాల్య వివాహం జరిగింది. యడవల్లి గ్రామా నికి చెందిన ఆదినారాయణ రెండో కుమారునికి పల్నాడు జిల్లాకు చెందిన 16 ఏళ్ల బాలికతో వివాహం జరిగిం ది. సమాచారం తెలుసుకున్న రాచర్ల పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు హుటాహుటిన గ్రామానికి వెళ్లి జరిగిన బాల్యవివాహం పట్ల విచారణ జరిపి, వారి ఆధార్ కార్డులు పరిశీలించి బాలిక మైనర్ అయినందున బాలికను గిద్దలూరు బాలసదన్‌కు చేర్చారు. సంబంధిత కుటుంబ వ్యక్తులపై కేసు నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ బి జ్యోతి, రాచర్ల ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వసంత, ఎంపిడిఓ సూరే వెంకట రామిరెడ్డి, తహశీల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కోటేశ్వరరావు, ఏఎస్ఐ ఆదిశేషయ్య పాల్గొన్నారు.

# మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ మే 01




మంథని డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ను గురువారం ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పటల్ సౌజన్యంతో మంథని ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం, కార్యక్రమాన్ని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడు తూ .జర్నలిస్టులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తాన న్నారు. డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇళ్ల స్థలాలతో పాటు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని, శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ క్లబ్ ఎవరికి పోటీ కాదు వార్తలు సేకరించడంలో పోటీ పడతాం తప్ప ఎవరికీ పోటీ కాదన్నారు. ఈ క్లబ్ ఏ పార్టీకి అను సంధానం కాదని అన్ని పార్టీలతో సమతుల్యంగా పనిచేస్తుందని ఆయన వాక్యానించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేయడమే ఈ క్లబ్బు ఉద్దేశమని క్లబ్బు అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో మీడియా సభ్యులతో పాటు రాజకీయ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో పంచాయితీ సర్పంచ్ ఎన్నికల పై తాజా అప్డేట్ ఇదే



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 1

తెలంగాణ రాష్ట్రంలో పంచాయితీసర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ విడుదల మరింత ఆలస్యం కానున్నట్లు సమాచారం. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలనే విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఇంకా స్పష్టత లేనట్లు తెలుస్తోంది. కులగణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించేందుకు చట్టబద్ధత కల్పించి, కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపినప్పటికీ, ఇప్పటివరకు సానుకూల స్పందన రాలేదని సమాచారం. తాజాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణనకు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధం లేదని పేర్కొనడంతో రాష్ట్రంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కులగణన ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించింది. అయితే, తాజా వ్యాఖ్యలతో ఎన్నికల షెడ్యూల్‌పై అనిశ్చితి మరింత పెరిగింది.

# పుష్ప-2 తొక్కిసలాట శ్రీతేజ్ హెల్త్ అప్‌డేట్ ఇచ్చిన తండ్రి



హైదరాబాద్ న్యూస్ మే1

తెలంగాణ పుష్ప-2 సినిమా రిలీజ్ రోజున సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ డిశ్చార్జి అయిన సంగతి తెలిసిందే. శ్రీతేజ్ హెల్త్ అప్‌డేట్‌ను అతని తండ్రి భాస్కర్ ఇచ్చారు. 'నా కుమారుడు కోలుకుంటున్నాడు. వైద్యుల సూచనతో ప్రస్తుతం రీహాబిలిటేషన్ సెంటర్‌కు తీసుకొచ్చాం. గతంతో పోలిస్తే ఆరోగ్యం 15 శాతం మెరుగైంది. ఫిజియోథెరపీ చేస్తే నరాలు రిలీఫ్ అయ్యి రెస్పాండ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని డాక్టర్లు చెప్పారు' అని భాస్కర్ చెప్పారు.

# మే డే సందర్భంగా పలు చోట్లో జెండా ఆవిష్కరణ





నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ మే1

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గల ప్రపంచ కార్మిక దినోత్సవసందర్భంగా వెంకటాపురం మండల కేంద్రంలో మే డే ను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా గురువారంరోజు పలుచోట్ల జెండా ఆవిష్కరించడంజరిగింది అనంతరం .కార్మికులు ప్రతి ఒక్కరు రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆటో కార్మికులు మెకానికల్ పనిచేసే కార్మికులు భవన నిర్మాణ కార్మికులు అంగన్వాడి టీచర్స్. ఆశ వర్కర్స్. పంచాయతీ కార్మికులు .ఇతర కూలీలు రోడ్ షోలో పాల్గొనడం జరిగింది.

# పంతం నెగ్గించుకున్న ట్రంప్



నివాస్ న్యూస్ ప్రతినిధి

వాషింగ్టన్ : ఉక్రెయిన్‌పై అనేక వారాల నుంచి అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి చేస్తున్న ఖనిజాల వెలికితీత ఒప్పందంపై ఇరు దేశాలు సంతకం చేశాయి. ఈ విషయాన్ని ఇరు దేశాలు బుధవారం అధికారికంగా ప్రకటించాయి. ఈ ఒప్పందంతో ఉక్రెయిన్‌లో విలువైన ఖనిజాలు, లోహాలను అమెరికా వెలికితీసుకుంటుంది. అదే సమయంలో రష్యాతో సంక్షోభం సమయంలో ఉక్రెయిన్‌కు అమెరికా కొంత మేరకు సహాయం చేస్తుంది. ఈ ఒప్పందాన్ని ఇప్పటి వరకూ యునైటెడ్ స్టేట్స్- ఉక్రెయిన్ రీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ అని ఇరు దేశాలు పిలిచాయి. తాజాగా దీనికి ఆర్థిక ఒప్పందంగా ప్రకటించాయి. ఈ ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఉక్రెయిన్ ఆర్థిక మంత్రి యులియా స్విరిడెంకో వాషింగ్టన్‌కు చేరుకున్నారు.


# సాగర్‌కు ఓనర్ తెలంగాణే

## ఎన్డీఎస్ఏ చైర్మన్ అనిల్‌జైన్ స్పష్టీకరణ

## వాలంతరిలో ఆయనతో ఈఎన్సీ నేతృత్వంలో అధికారుల భేటీ

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే1

హైదరాబాద్‌జాతీయ ఆనకట్టల భద్రత చట్టం-2021 ప్రకారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఓనర్ తెలంగాణ రాష్ట్రమేనని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) చైర్మన్ అనిల్‌జైన్ స్పష్టం చేశారు. ఎన్డీఎస్ఏకు సంబంధించిన 'డ్యామ్ హెల్త్ అండ్ రిహాబిలిటేషన్ మానిటరింగ్ అప్లికేషన్' వెబ్‌సైట్ (https://dharma.cwc.gov.in)లో డ్యామ్ ఓనర్‌గా ఎవరి పేరుతో ఉంటే.. వారే ఓనర్‌గా ఉంటారని తెలిపారు. దీని ప్రకారం సాగర్ ఓనర్ తెలంగాణ రాష్ట్రమేనని తేల్చి చెప్పారు. ఏపీ పర్యటన ముగించుకొని తెలంగాణ పర్యటనకు వచ్చిన అనిల్‌జైన్‌తో బుధవారం ఈఎన్సీ జి.అనిల్‌కుమార్ నేతృత్వంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారుల బృందం వాలంతరిలో సమావేశమైంది. రాష్ట్రంలో జాతీయ ఆనకట్టల భద్రత చట్టం అమలు తీరును అనిల్‌జైన్ అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి డ్యామ్‌కు సంబంధించిన డ్యామ్ బ్రేక్ అనాలసిస్ తయారు చేస్తున్నామని ఈఎన్సీ అనిల్‌కుమార్ తెలియజేశారు. వర్షాలకు ముందు, తర్వాత డ్యామ్‌లకు తనిఖీలు నిర్వహించి నివేదికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. ప్రతి డ్యామ్, బరాజ్‌కు సంబంధించిన ప్రత్యేక నిర్వహణ, పర్యవేక్షణ (ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్) నియమావళి (మాన్యువల్)ని సిద్ధం చేయాలని ఈ సందర్భంగా అనిల్‌జైన్ సూచించారు. నాగార్జునసాగర్ డ్యామ్‌కు మరమ్మతులు



చేయకపోతే డ్యామ్ భద్రత ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ విభజన తర్వాత నాగార్జునసాగర్ నిర్వహణ తెలంగాణకు, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ ఏపీకి వెళ్లిందని అనిల్‌కుమార్ జైన్‌కు వివరించారు. 2023 నవంబర్‌లో ఏపీ ప్రభుత్వం పోలీసు బలగాలతో బలవంతంగా నాగార్జునసాగర్ కుడివైపు భాగాన్ని తన అధీనంలోకి తీసుకుందని తెలిపారు. దీంతో డ్యామ్‌కు మరమ్మతుల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. చట్ట ప్రకారం సాగర్ డ్యామ్ ఓనర్ తెలంగాణ రాష్ట్రమేనని ఎన్డీఎస్ఏ చైర్మన్ బదులిచ్చారు.

కాళేశ్వరం బరాజ్‌లపై దిశానిర్దేశం చేయాలి

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల తాత్కాలిక, శాశ్వత పునరుద్ధరణ చర్యలకు ఎన్డీఎస్ఏ తుది నివేదికలో ఎలాంటి సిఫారసులు చేయలేదని ఈఎన్సీ అనిల్‌కుమార్ అన్నారు. ఈ అంశంపై చర్చించడానికి ఢిల్లీకి వస్తే నిపుణుల కమిటీని పిలిపించి తగిన సిఫారసులు చేయిస్తామని అనిల్‌జైన్ బదులిచ్చారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఎన్సీ (ఓఅండ్ఎం) టి.శ్రీనివాస్, రామగుండం సీఈ సుధాకర్‌రెడ్డి, కొత్తగూడెం సీఈ ఎ.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదంలో శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం ప్రాజెక్టు ప్రమాదంలో ఉందని, దిగువన ప్రమాదకర స్థాయిలో ప్లంజ్ పూల్ విస్తరించిందని, వర్షాలు ప్రారంభానికి ముందే మరమ్మతులు నిర్వహించాలని ఈఎన్సీ అనిల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. తక్షణమే చర్యలు తీసుకుంటున్నామని అనిల్‌జైన్ బదులిచ్చారు. నాగార్జునసాగర్ స్పిల్‌వేకు శాశ్వత మరమ్మతుల కోసం టవర్ క్రేన్ ఏర్పాటు చేశామని అనిల్‌కుమార్ చెప్పారు. సాగర్ కట్టపై ఏపీ ఆక్రమణను తొలగించి, మరమ్మతులకు సహకరించాలని కోరారు.

# "విద్యార్థి విజయం - దేశ భవిష్యత్‌కు మార్గం"

## సీతక్క చేతులమీదుగా ములుగు జిల్లా మేధావులకు ఘన సత్కారం









ములుగు జిల్లా ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ మే 1:

విద్య అనేది వ్యక్తిగత పురోగతి మాత్రమే కాక సమాజ నిర్మాణానికి మార్గదర్శకం కూడా. ఈ సార్వత్రిక సత్యాన్ని మరోసారి నిరూపిస్తూ, ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 2025 పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం ఈ రోజు (01.05.2025) మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణరాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకంగా పేర్కొన్నారు: "విద్యే వ్యక్తిని వెలిగించే శక్తి. చదువుకున్న యువతే దేశానికి అవసరమైన నాయకులు. తల్లిదండ్రుల త్యాగం, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం, విద్యార్థుల పట్టుదల - ఈ ముగ్గురి మేళవింపే విజయం. చదువుతో మార్పు సాధ్యమవుతుంది. గ్రామాల్లో నుండి మహానాయకులు పుట్టాలంటే విద్యారంగం బలపడాలి" అని ఆమె సందేశం నింపారు. వెంకటాపురం మండలం నుండి జడ్. పి ఎస్ ఎస్ వెంకటాపురం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. వారి వివరాలు:

జి. లిఖిత - 570 మార్కులు
చె. లక్ష్మీ ప్రసన్న - 569 మార్కులు
ఎస్. శ్రీజల్ - 569 మార్కులు
టి. రోహిత్ - 553 మార్కులు

వీరు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సత్కరించబడ్డారు. ఈ సందర్భంగా%ఇ% ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్ మరియు శేషనరసింహరావు విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

ప్రేరణనిచ్చిన ఘట్టం:

ఈ సత్కారం విద్యార్థుల్లో స్ఫూర్తిని, తల్లిదండ్రుల్లో గర్వాన్ని, ఉపాధ్యాయుల్లో ఆత్మసంతృప్తిని నింపింది. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా గౌరవించదగ్గ ప్రతిభ ఉట్టిపడుతోంది.

విద్యార్థుల కృషిని గుర్తించి, ప్రభుత్వమే చేతులారా మెచ్చుకోవడం, పాఠశాలల పట్ల సమాజ విశ్వాసాన్ని పెంపొందిస్తోంది. ఈ కార్యక్రమం పాఠశాల విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ, ప్రతిభను వెలికి తీయడమే కాకుండా, "చదువు దిశగా అడుగు - మార్పు దిశగా ప్రయాణం" అనే భావనను పెంపొందించేలా నిలిచింది.

# "మేడే కానుకగా నిరుద్యోగులకు న్యాయం"..!

## బ్యాక్‌లాక్ పోలీస్ అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి ఆశాజనక సంకేతం..!

ప్రతినిధి: నివాస్ న్యూస్ హైదరాబాద్ మే 1

తెలంగాణ నిరుద్యోగ యువతకు మేడే కొత్త ఆశల వెలుగు చూపిస్తోంది. గత సంవత్సరం నిర్వహించిన బ్యాక్‌లాక్ పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్షల్లో వచ్చిన 12 తప్పుల ప్రశ్నలపై తీవ్రస్థాయిలో నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. వారి బాధను గమనించిన అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్, మేడే సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభ్యర్థుల తరఫున న్యాయం చేయాలని కోరారు.

ప్రభుత్వ హస్తం - నిరుద్యోగులకు నేస్తం

ఈ అంశంపై కీలక నేతలతో చర్చలు జరిపిన అనంతరం, సీఎం రేవంత్ రెడ్డి "ప్రజల పాలన అంటే ప్రజల మాట వినడమే" అన్న మాటల్ని మరోసారి ధృవీకరించినట్టుగా రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ప్రభుత్వం మానవతా దృక్కోణంతో ఈ సమస్యను పరిష్కరించే దిశగా ఆలోచిస్తున్నదన్న సంకేతాలు కనిపిస్తున్నాయి.

చుంచు కుమార్ భావోద్వేగ ప్రకటన:

"ఇది ఉద్యోగం కోసం చేసే పోరాటం కాదు. వందల కుటుంబాల గౌరవాన్ని నిలబెట్టే ప్రయత్నం. ఒక పరీక్షలో జరిగిన లోపం వల్ల జీవితమే అస్తవ్యస్తం కావడం అన్యాయమని భావిస్తున్నాం. ప్రభుత్వం స్పందిస్తే మానవతా విలువలే గెలుస్తాయి. మేడే ఈసారి చరిత్రలో నిలిచే రోజు అవుతుంది," అని చుంచు కుమార్ అన్నారు.

న్యాయపరమైన వైపు - ప్రజా సంక్షేమంతో కలిపిన నిర్ణయం

ఈ అంశం కోర్టులో ఉన్నా, కోర్టు పరిమితుల్లోనే ప్రభుత్వం న్యాయం చేసే మార్గాలను అన్వేషిస్తోందన్న సంకేతాలు వినిపిస్తున్నాయి. ఇది విధానాలపరమైన నిర్ణయమే కాదు, గుండెల్లో నింపే ఆశకు ఇచ్చే న్యాయం కూడా.

బ్యాక్‌లాక్ పోలీస్ పరీక్షలో 12 ప్రశ్నలు తప్పులుగా నిర్ధారితమవడం.

అభ్యర్థులకు గ్రేస్ మార్కులు మంజూరు చేస్తే 100కి పైగా ఉద్యోగావకాశాలు.

ఈ అంశంపై ప్రభుత్వం సానుకూల దృష్టితో ముందడుగు వేసినట్లు సంకేతాలు.

చుంచు కుమార్ పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా యువత మద్దతు.

మేడే దినోత్సవం - కార్మికుల హక్కులకే కాదు, నిరుద్యోగుల ఆశలకు



కూడా న్యాయాన్ని పలికే రోజు.

ప్రజల అభిప్రాయం:

"రేవంత్ రెడ్డి సర్కార్ మా ఆకాంక్షలకు దారి చూపుతోంది. మేము ఎదురుచూస్తున్న న్యాయం కోసం పరిష్కారం లభిస్తుందని నిరుద్యోగ బాధితులు ఎదురుచూస్తున్నారు. చుంచు కుమార్ పోరాటం వల్ల మేం మళ్లీ ఆశపడగలగుతున్నాం," అని నిరుద్యోగులు భావావేశంతో తెలిపారు.

ఈ మేడే, కేవలం ఒక దినోత్సవంగా కాదు వందల కుటుంబాల్లో కొత్త జీవాన్ని నింపే సంధర్భంగా నిలిచే అవకాశం ఉంది. ప్రజల ఆశల పాలనకు ఇది పరీక్ష, రేవంత్ సర్కార్‌కు ఇది అవకాశంగా మారుతోంది. రేవంత్ సర్కార్ కి నిరుద్యోగ జీవితంలో ఒక మేడే అనేది కార్మికులు కాదు నిరుద్యోగ బ్యాక్లాగ్ ఉద్యోగాలు ఇచ్చిన ఒక ప్రజాపాలన ప్రభుత్వంగా తీస్తాయిగా చరిత్ర నిలిచిపోతుందని అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాజకీయ విశ్లేషకులు చుంచు కుమార్ ప్రభుత్వాన్ని ఇంకా 10 ఏళ్లపాటు ఇలాగే ఉంటుందని చెప్పారు. "ప్రజల కష్టానికి న్యాయం చేయడమే ప్రజాపాలన లక్ష్యం. రేవంత్ సర్కార్ అది నిరూపించే సమయం ఇదే!" - చుంచు కుమార్

# కార్మికుల బాగోగులు చూసేది టిడిపినే

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి : రాష్ట్రంలో కార్మికుల బాగోగులు చూసేది టిడిపినే అని ఆ పార్టీ నేతలు అన్నారు. మేడే వేడుకలు టిడిపి కార్యాలయంలో గురువారం జరిగాయి. ఈ సందర్భంగా శాసనమండలి చీఫ్‌విప్ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కార్మిక వ్యవస్థ నానాటికి పుంజుకుంటోందని అన్నారు. 2017లో కోటి మందికి బీమా ఇప్పించిన ఘనత చంద్రబాబుదే అని చెప్పారు. మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన హయాంలో కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. ప్రభుత్వ సలహాదారులు ఎన్ఎండి షరీఫ్ మాట్లాడుతూ కార్మికులు పార్టీకి పట్టుకొమ్మలు అని అన్నారు. సంఘటిత కార్మికుల్లో పట్టు సాధించాలని, వారికి సంక్షేమ కార్యక్రమాలు అందించాలని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందన్నారు. మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ వైసిపి హయాంలో నిర్మాణరంగం కుదేలైందని, భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారని అన్నారు. బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్ మాట్లాడుతూ కార్మికులకు కూటమి పాలనలో పెద్దస్థాయిలో మంచి జరుగనుందనే విశ్వాసాన్ని ప్రజల్లో కలగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో



మాజీ ఎమ్మెల్సీ పి అశోక్‌బాబు, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు తదితరులు పాల్గన్నారు.

రైతుల భూములు తనఖా పెట్టి రాజధాని నిర్మాణం

అమరావతి రాజధాని నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం ఖజానా నుంచి పెట్టడం లేదని మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు అన్నారు. రైతులు ఇచ్చిన భూములను తనఖా పెట్టి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తీసుకొచ్చే డబ్బులతో రాజధాని నిర్మాణం చేపడతామని చెప్పారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అమరావతి కూడా హైదరాబాద్‌కు లాగా ఉద్యోగాలు కల్పించే కల్పవృక్షంగా మారుతుందని చెప్పారు.

# కార్మికుల శ్రమ వెలకట్టలేనిది కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

## వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్



నివాస్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ల : కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరూ కార్మికులే.. శ్రమనే నమ్ముకుని పనిచేసే ప్రతి ఒక్కరూ శ్రామికులే.. అలాంటి కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ దేశ శ్రేయస్సు కోసం ఎండనకా, వాననకా కాలాలకు అతీతంగా అహర్నిశలు శ్రమిస్తున్న శ్రామికులు ఈ దేశ ప్రగతికి మూలాలన్నారు. శ్రామిక శక్తిని మించిన ఆస్తి లేదన్నారు. కార్మికుల స్వేదం చిందించకపోతే ఏ దేశం ప్రగతిశీల మార్గంలో నడవబోధనడంలో అతిశయోక్తి కాదని పేర్కొన్నారు. గుండు పిన్ను నుంచి విమానం వరకు ప్రతి వస్తువు తయారీకి శ్రామికుల శ్రమ ఎంతో ఉంటుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దేశ భవిష్యత్తు నిర్మాణంలో కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని అలాంటి కార్మికులందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలని మేడే డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ చెప్పారు.

# వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మేడే వేడుక లు



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ మే 1: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వర్కర్స్ పార్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దేవాదులసూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో కార్యాలయంలో మే డే జెండా ఆవిష్కరణ చేసారు, సందర్భంగా మాట్లాడుతూ మేడే అంటే కార్మికుల దినోత్సవం అని, కార్మిక కర్షకుల పని వేతనాలపై పోరాట సమితియే మేడేని, కార్మికుల యొక్క శ్రమ వేతనాల గంటలపై, శ్రామికుల యొక్క శ్రమను వృధా చేయకుండా వారికి అందవలసిన ఫలాలను అందే విధంగా కృషి మేడే నినాదంఅని, స్వతంత్రం వచ్చిన ఇప్పటికి కూడా శ్రామికుల యొక్క శ్రమ దోపిడీ జరుగుతూనే ఉందని, ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా శ్రామికులకు అందవలసిన ఫలాలు అందడం లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమ స్థాపించినప్పటికీ కార్మికులకు సరైన జీవన ఉపాధి లేకుండా పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పితాని బేబీ రావు, కుసుమే నరసింహారాజు, కోలా శ్రీను, కే ప్రసాద్, జి. వెంకటరమణ, కముజు సుందర్ రావు, కే. సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డి పాళెం రోడ్డు ప్రమాదంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



కోవూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మే 1 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కోవూరు మండలం పోతిరెడ్డి పాళెం గ్రామంలో నిన్న జరిగిన ప్రమాదంలో ఇంట్లోకి కారు దూసుకెళ్లిన సంఘటనలో మృతి చెందిన రమణయ్య కుటుంబాన్ని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరామర్శించారు మృతుడు రమణయ్య భౌధిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కారు ప్రమాదంలో మృతవాత పడ్డ రమణయ్య కుటుంబానికి 1 లక్ష రూపాయల ఆర్థిక సంహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ ఆలయ సేవా కమిటి ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ నాగరాజ టిడిపి నాయకులు ఇంత మల్లారెడ్డి కోడూరు కమలాకర్ రెడ్డి గాదిరాజు అశోక్, అడపాల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ శ్రామిక వర్గ పోరాట దీక్ష దినోత్సవం మేడే




నివాస్ న్యూస్ ప్రతినిధిపిడుగురాళ్ల అంతర్జాతీయ శ్రామిక వర్గ పోరాట దీక్ష దినోత్సవం మేడే సందర్భంగా, పిడుగురాళ్లలోని పిల్లుట్ల రోడ్డులోని సున్నపు బట్టీల వద్ద ఎం.సి.పి.ఐ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఎగురవేసి, చికాగో అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎం.సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఓర్సు కృష్ణ అధ్యక్షత వహించగా,పిడిఎం రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాసరావు కార్మికులతో కలిసి ఎర్రజెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ "1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు 8 గంటల పని దినానికి కోసం ఐక్యంగా పోరాడారు. ఈ ఉద్యమంపై పెట్టుబడిదారుల ప్రభుత్వం సైనిక బలగాలతో దాడిచేసి పలువురు కార్మికులను హత్య చేసి,వందల మందిని గాయపరిచారు. ఉద్యమ నేతలపై అక్రమ విచారణలు జరిపి,కొందరికి ఉరి, మరికొందరికి జీవిత ఖైదులు విధించారు. ఈ పోరాటంలో కార్మికుల రక్తంతో తడిసిన జెండానే ఈరోజు ఎర్రజెండాగా నిలిచిందని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కుమార్,సి.టి.యు.నాయకులు చల్లా నారాయణ, కుంచాలకోటేశ్వరరావు,కల్లూరి పుల్లారెడ్డి,చల్లా తిరుపతయ్య పాల్గొన్నారు.

# ముమ్మిడివరం టిడిపి కార్యాలయంలో మేడే వేడుకలు



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 1:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టి ఎన్ టి యు సి సెక్రటరీ బూరుగు కళ్యాణ్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవంను పెద్ద ఎత్తున నిర్వహించారు. ముందుగా ముమ్మిడివరం నియోజకవర్గ టి ఎన్ టి యు సి అధ్యక్షులు నక్క రామకృష్ణ జెండా ఆవిష్కరణ చేసి సమావేశం నిర్వహించారు. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీకి అనుబంధ శాఖగా రాష్ట్రములోని కార్మికులకు అండగా టిఎన్టియుసి కార్మిక సంఘముగా కార్మిక శక్తిగా ఉండి కార్మికుల ఐక్యత సంక్షేమం కార్మికుల హక్కుల రక్షణ కల్పిస్తూ టిఎన్ టి యు సి రాష్ట్రములో ఎదురులేని కార్మిక యూనియన్ గా అవతరించిందని గత ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులకు భవన నిర్మాణ అనుబంధ కార్మికులైన ఎలక్ట్రికల్ ప్లంబింగ్ కార్మికులకు పనులు లేక వేరే రాష్ట్రాలకు వలస వెళ్లడం జరిగిందని, ఇప్పటి ప్రభుత్వములో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రజలందరికీ ఇసుక ఉచితంగా ఇవ్వటం వలన భవన నిర్మాణరంగం ఊపిరి పోసుకుందని తద్వారా భవన నిర్మాణ రంగంలోని కార్మికులందరూ వలస ప్రాంతాల నుండి వారి వారి గ్రామాలకు తిరిగి వచ్చి పనులు చేసుకుంటున్నారని, కార్మికులకు ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా చేస్తున్నారని, సంబంధిత సచివాలయ అధికారులతో ప్రమాద బీమా నమోదు చేయించుకోవాలని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కార్మికులందరికీ వెంటనే ఈఎస్ఐ హాస్పిటల్ జిల్లా కేంద్రమైన అమలాపురం లో స్థాపించే విధముగా స్థానిక శాసనసభ్యులు బుచ్చి బాబు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ చైర్మన్ గొల్ల కోటి దొరబాబు, దొమ్మేటి రమణ కుమార్, తాడి నరసింహారావు, గొల్లపల్లి గోపి, చిక్కాల అంజిబాబు, ఏళ్ల ఉదయ్, ఉంగరాల వెంకటేశ్వరరావు,టి ఎన్ టి యు సి సెక్రటరీ బూరుగు కళ్యాణ్, రెడ్డి శ్రీను, మెండి కమల, నిమ్మకాయల విషు , కుంచె శ్రీను,కంచర్ల సురేష్, గోదాసి గణేష్, రెడ్డి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరణ మరియు మెడికల్ క్యాంపు ప్రారంభోత్సవం వేమిరెడ్డి




నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మే 1 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో 48వ డివిజన్ కుక్కల గుంట వద్ద మేడే సందర్భంగా తెలుగు నాడు మున్సిపల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టి ఎన్ టి యు సి జెండా ఆవిష్కరణ మరియు మెడికల్ క్యాంప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి పై కార్యక్రమంలో టి ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి గుమ్ముడుపూడి కళ్యాణ మరియు జనసేన నాయకులు గురుకుల కిషోర్ , మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దుమ్ములపేట పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

కాకినాడ : విద్యార్థులలో మానసిక సామర్థ్యాన్ని పెంచడానికి కళలు, చదువు, ఆట, పాట, పాఠశాలలకు విద్యార్థులు ఆకర్షితులు అవ్వాలనే లక్ష్యంతో స్థానిక దుమ్ములపేట నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని కాకినాడ అర్బన్ మండల విద్యాశాఖ అధికారి-1 కేవీవి సూర్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి-2 చెవ్వూరి రవి తెలిపారు. ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులలో క్రాఫ్ట్, ఆర్ట్, మ్యూజిక్, వ్యాయామం తదితర విషయాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు కోచ్ లుగా పది రోజులు పాటు జరిగే ఈ శిక్షణ శిబిరంలో విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న సామర్థ్యాలను గుర్తించడానికి ఈ శిక్షణ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మొదటిరోజు శిక్షణ శిబిరం కార్యక్రమానికి 40 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. భవిష్యత్తులో కూడా కాకినాడ నగరంలో మరిన్ని వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ములపాట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, ఉపాధ్యాయులు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

# పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యరపతినేని





నివాస్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావుపాల్గొని, పిడుగురాళ్ల పట్టణంలోని 11వ వార్డుకు చెందిన వివిధ రకాల పెన్షన్ దారులకు పింఛన్లను పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ , మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల పట్టణం లోని వివిధ హొదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొనటం జరిగింది.

# ఘనంగా మే డే 139 వ జెండా ఆవిష్కరణ చేసిన సిపిఎం సిపిఐ నాయకులు

అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి పల్నాడు జిల్లా జిల్లా అమరావతి ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో ప్రపంచ కార్మికుల హక్కుల పరిరక్షణ దినంగా 12 గంటల నుండి ఎనిమిది గంటలకు కుదించబడిన కార్మికుల సమైక్య ఉద్యమ మేడేపర్వదినాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటూ పండుగ వాతావరణం లో మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్ని నిర్వహించుకుంటున్న కార్మికులందరికీ సిపిఐ తరఫున పల్నాడు సిపిఐ కార్యవర్గ సభ్యులు బైరావటం రామకృష్ణ విప్లవ అభినందనలు తెలిపారు గురువారం మండల కేంద్రమైన అమరావతి లోనే సిపిఐ కార్యాలయంలో సిపిఐ జెండా ఆవిష్కరణ అనంతరం అమరావతి లోనే సత్తెనపల్లి క్రాస్ రోడ్డు వద్ద అమరావతి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ మేడే జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదదేశంలోనే చికాగో నగరంలో 8 గంటల పని దినాన్ని సాధించుకునేందుకు కార్మికుల హక్కుల పరిరక్షణ దినంగా పాటించేందుకు సాగిన సుదీర్ఘ ఉద్యమంలో అమరులైన కార్మికుల రక్తంతో తడిసిన ఎర్రని జెండా మేడే జెండాగా ఆవిష్కరించిందని వారు తెలిపారు ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు నందిగం సుధాకర్ పి శ్రీనివాసులు మేడే జెండాలను ఆవిష్కరించారు కార్యక్రమంలొ నాయకులు బెజ్జ వేదాంతంఆటో యూనియన్ నాయకులు ప్రభుదాస్లూథియాయుగోపి శ్రీను కే మంత్రాలు పి నాగేశ్వరరావు



పి నాగరాజు ఆర్ నూకల రావు మత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# అమరావతిలో మేడే సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలోఘనంగా జండా ఆవిష్కరణ

అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి మే ఒకటి అమరావతి ప్రపంచ కార్మికుల దినోత్సవం పర్వదినం సందర్భంగా అమరావతిలో సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఘనంగా జరిగింది పంచాయతీ కార్మికులు రిక్షా కార్మికులు సిఐటియు సిపిఎం నాయకులు పలుచోట్ల ఎర్రజెండాలు ప్రదర్శనతో పతాకాల్ని ఆవిష్కరించారు ముందుగా పంచాయతీ ఆఫీస్ పాత లారీ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ బస్టాండ్ సెంటర్ మ్యూజియం సెంటర్ సిపిఎం ఆఫీస్ ప్రాంతాల్లో జెండాలని ఆవిష్కరించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి పిసూరిబాబు మాట్లాడుతూ కార్మికుల శ్రమ దోపిడీ విముక్తి కోసం 8 గంటల పని కోసం కార్మికుల హక్కుల కోసం మహిళల పురుషులతో పాటు సమాన హక్కుల కోసం గత 150 సంవత్సరాల క్రిత కార్మికులు పోరాటాలు ద్వారా సాధించుకున్నామని సాధించుకున్న




హక్కులు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేటర్ అనుగుణంగా దోపిడీ చేయడం కోసం కార్మిక చట్టాలు మారుస్తున్నారని అన్నారు పోరాటాల ఫలితంగా 25 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వర్గం అడ్డుకుందని అన్నారు కార్మిక కర్షక వర్గాలు ఐక్యతతో ప్రజావ్యతిరేక విధానాల్ని తిప్పి కొట్టాలని అన్నారు ఈనెల 20న దేశవ్యాప్తంగా కార్మిక కర్షిక సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మేడే స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ నాయకులు గుడిసె సతీష్ వెంకటేశ్వర్లు రిక్షా కార్మిక సంఘం నాయకులు టి కృష్ణ కార్పెంటర్స్ నాయకులు ఎస్కే రఫీ ఎం సుబ్రహ్మణ్యం సిఐటియు నాయకులు ఎస్ రాజు కే ఏషియా సిపిఎం నాయకులు ఎస్ డి మోహిదీన్ వలి వెంకటేశ్వరరాజు మురహరి వివిధ రంగాల్లో పనిచేస్తున్న నాయకులు నాగరాజు పాములు టి సూరిబాబు టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు ఇట్లు సిఐటియు సిపిఎం అమరావతి కమిటీ బి సూరిబాబు కార్యదర్శి

# ప్రజాసేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చాను

కొడవలూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మే 1 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం గుండాలమ్మపాళెం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికీ పల్లం రెడ్డి సురేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి టిడిపి,జనసేన,బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. సచివాలయ సిబ్బంది ఇతర అధికారులతో కలిసి ఇల్లిల్లు తిరిగి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పెన్షన్ల పంపిణి చేశారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను సావధానంగా విన్నారు. అనంతరం గుండాలమ్మ పాళెం గ్రామంలో 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డును ఆమె ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములుగా చేయడం ద్వారా ప్రతి నెల నేరుగా ప్రజలను కలిసే అవకాశం కలుగుతుందన్నారు. తద్వారా స్థానిక సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందన్నారు. ఎన్నికలలో చేసిన ప్రతి హామీదశలవారీగా అమలు చేసుకుపో తున్నామంటూ మహిళలకు ఉచితంగా 3 సిలెండర్లు, వేట విరామ సమయంలో మత్స్యకారులకు 20 ఆర్థిక సహాయం పథకాలను ఉదహరించారు. రానున్న జూన్ నెలలో తల్లికివందనం పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లుగా అభివృద్ధి స్తంభించి అస్తవ్యస్థమైన రాష్టానికి చంద్రబాబు గాడిలో పెడుతున్నారని 15 వ ఆర్థిక సంఘ నిధుల సద్వినియోగం ద్వారా అభివృద్ధి పనులతో గ్రామాలకు పండుగ కళ వచ్చిం దన్నారు. పంచాయతి రాజ్, విద్యాశాఖ మంత్రులుగా పవన్ కళ్యాణ్, లోకేష్ బాబుబాధ్యతలు చేపట్టాక ఇటు గ్రామీణాభివృద్ధి అటు విద్యాశాఖలో సమూల మార్పులు



వచ్చాయన్నారు విజన్ 47 సాధనలో భాగంగా వయోభారాన్ని కూడా లెక్క చేయకుండా చంద్రబాబు నాయుడు కష్టపడుతున్నారన్నారు. కోవూరు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనారోగ్య పీడితులకు 3 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న మానవతావాది అని చంద్రబాబునాయుడుని ప్రశంసించారు. ప్రభుత్వం అధికారికంగా వారానికోసారి గ్రీవెన్స్ నిర్వహిస్తే తన నివాసంలో కోవూరు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి రోజు గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మండల ఇంచార్జిల పై కొందరుప్రచారం చేస్తున్న అపోహలను నివృత్తి చేస్తూ నాయకుల మధ్య సమన్వయం కోసమే ఇన్చార్జీలను నియమించినట్టు పేర్కొన్నారు. రోడ్లు, డ్రైన్లతో పాటు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 25 లక్షల వ్యయంతో శ్మశానవాటిక నిర్మిస్తున్నట్లు ఆమె గుండాలమ్మ పాళెం గ్రామస్థులకు హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారావు, సర్పంచ్ దివ్యారెడ్డి, జడ్పీటీసీ సరోజనమ్మ, పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, మండల టిడిపి నాయకులు జి వి ఎన్ శేఖర్ రెడ్డి, అమరేంద్ర రెడ్డి, స్థానిక నాయకులు పల్లంరెడ్డి సురేష్ రెడ్డి, సాయిమోహన్ రెడ్డి, సుజిత్ కుమార్ రెడ్డి, జనసేన నాయకులు నక్క శివకృష్ణ, బిజెపి నాయకులు చేకూరి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు శ్రమకు తగిన వేతనం ఇవ్వాలి

అనంతపురం :నివాస్ న్యూస్ ప్రతినిధి మతాలు వేరైనా కులాలు వేరైనా కష్టపడి పని చేసే శ్రామికులందరూ ఒక్కటే అని తెలియజేసి అందరూ కలిసి చేసుకునే పండుగ మే డే దినోత్సవం దేశమంతటా చేసుకుంటున్న కార్మికుల పండుగ మేడే కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా గుర్తించి శ్రమకు తగ్గ జీతం ఇవ్వాలని పని భారం తగ్గించాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంభూపాల్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు నిర్వహించిన మేడే కార్యక్రమానికి హాజరైనారు మేడే సిఐటియు జెండాని మున్సిపల్ కార్మికుడు నారప్ప జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేంద్ర కుమార్ వెంకటనారాయణ ముర్తుజ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంభూపాల్ మాట్లాడుతూ దేశాన్ని ముందుండి నడిపిస్తున్న కార్మిక కృషిని కష్టాన్ని గుర్తించలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎనిమిది గంటల పని విధానం ఎన్నో పోరాటాలు చేసి కార్మికుల ప్రాణ త్యాగాలు చేసిన తరువాతనే ఎనిమిది గంటల పని విధానం అమలు కావడం జరిగిందన్నారు. 150 సంవత్సరాల కిందట పెట్టుబడిదారులు 18 గంటల పని విధానాన్ని అమలుచేసి కార్మికుల కష్టాన్ని శ్రమని, చెమటని సొమ్ము చేసుకొని అందలమెక్కడం జరుగుతున్నదన్నారు. కార్మికులు మాత్రం పూట గడపడానికి కుటుంబాలకి దూరమవుతూ శ్రమ దోపిడీకి గురి కావడం జరుగుతున్నదన్నారు. కార్మికులందరూ ఐక్యత పోరాటం చేసి తమ ప్రాణాలు పోగొట్టుకొని సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని మరలా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వాలు 14 గంటల పని విధానాన్ని అమలులోకి తేవాలని యత్నిస్తున్నదని మండిపడ్డారు. రాజ్యాంగ నిబంధనలను కొట్టివేస్తూ రాజ్యాంగాన్ని మార్చేసి 44 లేబర్ కోర్టుగా ఉన్న చట్టాన్ని నాలుగు లేబర్ కోర్టులుగా కుదించారన్నారు. నాలుగు లేబర్ కోట్ల విధానం అంబానీ ఆదానీ లాంటి వాళ్ళకి అందలం ఎక్కించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి తప్ప కార్మికుల కష్టాన్ని గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయిందన్నారు. రాష్ట్ర ప్రజలందరిని ఆరోగ్య వంతులు చేస్తున్న మున్సిపల్ కార్మికులు అర్ధాకలితో చస్తుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం మున్సిపల్ కార్మికులకు కాళ్లు కడిగి పాపాలు



పోగొట్టుకుంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్ కార్మికులకు కాళ్లు కడిగితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన పాపం పోదు మున్సిపల్ కార్మికులకు జీతం పెంచి పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల హత్యాచారము వేధింపులు హత్యలు చేస్తున్నటువంటి వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని మహిళలకు రక్షణగా ప్రభుత్వాలు నడుచుకోవాలని కార్మికుల శ్రమ నీ కష్టాన్ని గుర్తించాలని పెట్టుబడిదారుల కాకుండా కార్మికులకు అండగా ఉండాలని తెలియజేశారు. లేని పక్షాన కార్మికులందరూ ఐక్యత పోరాటానికి సంసిద్ధమవుతారని హెచ్చరించారు. కార్మికుల కష్టాల్లో ప్రతిక్షణం సిపిఎం, సిఐటియు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎన్టీఆర్ సీనా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ రెగ్యులర్ కార్మికుల నగర అధ్యక్షులు ముత్తరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రి స్వామి తిరుమలేష్ ట్రెజర లక్ష్మీనరసమ్మ, నగర ఉపాధ్యక్షులు శశింద్ర కుమార్, మహిళా కన్వీనర్ వరలక్ష్మి, కమిటీ సభ్యులు నారాయణస్వామి, ప్రభాకర్, బంగ్లా రాఘవేంద్ర, ప్రసాద్, పెన్నా అశోక్, మరియమ్మ, తదితర కార్మికులందరూ పాల్గొన్నారు.

# కొత్తపేట లో ఘనంగా మేడే వేడుకలు

## కార్మికుల కష్టాన్ని గుర్తించింది డా. బి.ఆర్ అంబేద్కర్: పాలంగి దుర్గారావు.

కొత్తపేట నివాస్ న్యూస్ ప్రతినిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం ఓల్డ్ బ్యాంక్ కాలనీలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా తాపీ మేస్త్రీల రిజిష్టర్ నెం. 2302 భవన నిర్మాణ కార్మిక సంఘం వద్ద ప్రెసిడెంట్ రాకుర్తి వెంకటేశ్వరావు వైస్ ప్రెసిడెంట్ పాలంగి దుర్గారావు ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఎగురవేశారు. అనంతరం కొత్తపేట మెయిన్ రోడ్డులో ర్యాలీ నిర్వహించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, మే డే వరిల్లాలి అని నినాదాలు చేశారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్ దుర్గారావు మాట్లాడుతూ మన దేశంలో కార్మికోద్యమ పితామహుడు, కార్మిక, సామాజిక సమస్యలపై కేంద్రీకరించిన తొలి పత్రిక 'దీన బంధు ' సంపాదకుడు నారాయణ్ మేఘాజీ లోఖండే అని, ఆయన మహాత్మా జ్యోతిబా పూలే ఏర్పాటు చేసిన సత్య శోధక సమాజ కార్యక్రమాల వుత్తేజంతోనే దేశంలోనే తొలి కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారనే విషయం చాలా తక్కువ మందికే తెలుసు అని అన్నారు. సమాజం పనినే కాకుండా కార్మికులను కూడా విభజించి చూస్తోందని, ఏ నాగరిక సమాజంలోనూ ఇలా ఉండదని అంబేద్కర్ చెప్పారన్నారు. పనిగంటలను 12 నుంచి ఎనిమిదికి తగ్గించాలని 1942 నవంబరు 27న దిల్లీలో తన అధ్యక్షతన నిర్వహించిన నాలుగో భారత కార్మిక సదస్సులో అంబేద్కర్ తొలిసారిగా ప్రతిపాదించారని కార్మికులకు ప్రయోజనం చేకూర్చేలా అంబేద్కర్ కృషితో వచ్చిన నిబంధనలు, మారిన/తెచ్చిన17 చట్టాలను వివరించారు.




1. పనిగంటలు ఎనిమిదికి తగ్గింపు
2. లింగభేదం లేకుండా సమాన పనికి సమాన వేతనం
3. వేతన చెల్లింపు చట్టం
4. కనీస వేతనాల చట్టం
5. ఉద్యోగుల వేతన సవరణ చట్టం
6. భారత కర్మాగారాల చట్టం
7. భారత కార్మిక సంఘ చట్టం
8. కార్మికుల పరిహార చట్టం
9. కార్మికుల రక్షణ చట్టం
10 ప్రసూతి ప్రయోజనాల చట్టం
11. కార్మిక రాజ్య బీమా(ఈఎస్ఐ) చట్టం
12. మహిళలు, బాల కార్మికుల రక్షణ చట్టం
13. బొగ్గు గనుల కార్మికుల భవిష్య నిధి, బోనస్ చట్టం
14. మహిళా కార్మికుల సంక్షేమ నిధి
15. బొగ్గు గనుల్లో భూగర్భ పనుల్లో మహిళల నియామకంపై నిషేధం పునరుద్ధరణ
16. వేతనంతో కూడిన సెలవులు
17. సామాజిక భద్రత

అని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాకుర్తి వెంకటేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ పాలంగి దుర్గారావు సెక్రటరీ ఎలిశెట్టి వెంకటరమణమూర్తి జాయింట్ సెక్రటరీ బందారు ఆంజనేయులు ట్రెజరర్ ముద్రగడ వీరభద్రరావు మరియు పలువురు భవన నిర్మాణ కార్మికులు తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు.

# అనుకున్న మేర చేయలేకపోయాం : ప్రజాప్రతినిధుల సమావేశంలో జగన్

అమరావతి:నివాస్ న్యూస్ ప్రతినిధి వైసిపి ప్రభుత్వ హయాంలో కార్యకర్తలకు అనుకున్న మేర చేయలేకపోయామని, జగన్ 2.0లో అందరికీ పెద్దపీట వేస్తామని మాజీ సిఎం, వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులతో గురువారం తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో విచ్చలవిడిగా స్కాములు జరుగుతున్నాయని తెలిపారు. ఇసుక, మట్టి, మద్యం ప్రతిదీ మాఫియా నడుస్తోందని విమర్శించారు. ఊరిలో ఎక్కడ చూసినా బెల్టు షాపులే దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దోపిడీ చేస్తున్నారని వివరించారు. రాష్ట్రమంతా దోచుకో, పంచుకో తినుకో అనే పద్ధతి నడుస్తోందని, అడ్డగోలుగా భూ దోపిడీ సాగుతోందని పేర్కొన్నారు. రూపాయికి ఇడ్లీ రాకపోయినా ఎకరం భూమి మాత్రం ఇస్తున్నారని విమర్శించారు. ఊరుపేరులేని కంపెనీలకు భూములు దారధత్తం చేస్తున్నారని, మొబిలైజేషన్ అడ్వాన్సులు పేరిట దోచుకుంటున్నారని వివరించారు. చంద్రబాబుకు ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెబుతారని విమర్శించారు. ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు చూపించిన తెగువ అమోఘమని, నిబద్ధతతో నిలబడ్డారని పేర్కొన్నారు. విశ్వసనీయ రాజకీయాలు అంటే వైసిపి



ప్రజాప్రతినిధులను చూసి చంద్రబాబు నేర్చుకోవాలన్నారు. రాష్ట్రం రాక్షస పాలనలో ఉందని, దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని వివరించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఓడినా ప్రజల గుండెల్లో ఉన్నామని తెలిపారు.

# డిఎస్సి జిల్లాకు ఒక పేపర్‌లో నిర్వహించాలి

అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన డిఎస్సి పరీక్షను ఒక జిల్లాకు ఒక పేపర్ విధానంలో నిర్వహించాలని డివైఎఫ్ఐ రాష్ట్రకమిటీ కోరింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వై రాము, జి రామన్న గురువారం లేఖ రాశారు. ఎటువంటి అవినీతికి తావు లేకుండా, అందరికీ సమన్యాయం జరగాలంటే జిల్లాకు ఒక పేపర్ విధానం తీసుకురావాలని కోరారు. నర్మాలైజేషన్ వల్ల డిఎస్సి అభ్యర్థులు భయాందోళనకు, గందరగోళానికి గురవుతున్నారని తెలిపారు. తక్షణమే స్పందించి ఒకే పేపర్ ఉండేలా చూడాలని కోరారు. అభ్యర్థులకు వయోపరిమితి 47ఏళ్లకు పెంచాలని, ప్రిపరేషన్ కోసం కనీసం 90 రోజుల సమయం ఇవ్వాలని కోరారు. దరఖాస్తు చేసుకునే సమయంలో వస్తున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.

# కావ్య పాప గ్లామర్ ఫీస్ట్ ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్



కావ్య పాప గ్లామర్ ఫీస్ట్ ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్ మెస్మరైజ్ చేస్తోందనే మాట వినిపిస్తోంది. తన అందానికి కాస్త గ్లామర్ టచ్ ఇస్తూ కుర్రాళ్ళకి విజువల్ ఫీస్ట్ అందిస్తోందని కామెంట్స్ వస్తున్నాయి. బాలు సినిమాలలో చైల్డ్ యాక్టర్ గా నటించిన కావ్య కళ్యాణ్ రామ్ ను అంత ఈజీగా ఎవరూ మర్చిపోరు. ఈ పిల్లి కళ్ళ పాప 'మసూద' సినిమాతో హీరోయిన్ గా మారింది. మొదటి చిత్రంతోనే సక్సెస్ అందుతుంది. తర్వాత 'బలగం' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ దక్కింది. ఈ రెండు సినిమాలు ఆమెకు టాలీవుడ్ లో మంచి క్రేజ్ తీసుకొచ్చాయి. తర్వాత శ్రీ సింహకు జోడీ 'ఉస్తాద్' సినిమాలో ఈ బ్యూటీ నటించింది. అయితే ఈ చిత్రం చెప్పుకోదగ్గ స్థాయిలో సక్సెస్ కాలేదు. బాలీవుడ్, హాలీవుడ్ కనెక్షన్! ఈ మూవీ తర్వాత ఇప్పటివరకు కావ్య కళ్యాణ్ రామ్ కొత్త చిత్రం అయితే రాలేదు. కానీ సోషల్ మీడియాలో ఆమె చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో తన అప్డేట్స్ షేర్ చేస్తూ ఉంటుంది. అలాగే అప్పుడప్పుడు గ్లామర్ ఫోటోలతో ఎట్రాక్ట్ చేస్తోంది. ఈ అమ్మడు ఫోటోలకు సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఉంది. అందుకే ఎలాంటి ఫోటోలు పెట్టిన వైరల్ అవుతూ ఉంటాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ వైట్ కలర్ గౌన్ లో అదిరిపోయే లుక్స్ తో గ్లామర్ ఫోటోలని షేర్ చేసింది. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్ మెస్మరైజ్ చేస్తోందనే మాట వినిపిస్తోంది. తన అందానికి కాస్త గ్లామర్ టచ్ ఇస్తూ కుర్రాళ్ళకి విజువల్ ఫీస్ట్ అందిస్తోందని కామెంట్స్ వస్తున్నాయి. ఈ ఫోటోలు పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆమె అందాన్ని వర్ణిస్తూ ఎమోజీలు పెడుతున్నారు. తెలుగు అమ్మాయిలను తెలుగు సినిమాల్లో హీరోయిన్స్ గా ఎంకరేజ్ చేయడం లేదనే మాట చాలా కాలంగా వినిపిస్తోంది.

# చిరు సాబ్.. ఏజ్ పెరుగుతుందా? తగ్గుతుందా?

బ్లాక్ గూగుల్స్ పెట్టుకున్న మెగాస్టార్.. వేరే లెవెల్ లో ఉన్నారని చెప్పాలి. ప్రస్తుతం చిరంజీవి.. కొత్త పిక్స్ తెగ చక్కర్లు కొడుతున్నాయి. బాస్ అదరగొట్టేశారని ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఎన్నో అవార్డులు.. మరెన్నో ఘనతలు.. ఇంకెన్నో రివార్డులతో ఎప్పటికీ చెరగని ముద్ర వేసుకున్నారు. ఇప్పటి వరకు ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాల్లో నటించి మెప్పించారు. తన యాక్టింగ్, వేరే లెవెల్ డ్యాన్స్ తో ఒక బ్రాండ్ గా ఎదిగిన ఆయన.. ఇప్పటికీ కుర్ర హీరోలకు గట్టిపోటీనిస్తూ దూసుకుపోతున్నారు. ఆరు పదుల వయసులో కూడా ఇంకా కుర్రాడిలాగే కనిపిస్తుంటారు చిరు. ఎప్పటికప్పుడు ఫొటో షూట్స్ తో సందడి చేస్తుంటారు. తన యంగ్ లుక్స్ తో ఆకట్టుకునే చిరు లేటెస్ట్ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. సింపుల్ అండ్ మోడ్రన్ డ్రెస్ వేసుకున్న ఆయన.. గార్డెన్ లో కిర్రాక్ పొజులు



ఇచ్చారు. బ్లాక్ గూగుల్స్ పెట్టుకున్న మెగాస్టార్.. వేరే లెవెల్ లో ఉన్నారని చెప్పాలి. ప్రస్తుతం చిరంజీవి.. కొత్త పిక్స్ తెగ చక్కర్లు కొడుతున్నాయి. బాస్ అదరగొట్టేశారని ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు. వయసు పెరుగుతుందో.. తగ్గుతుందో అర్థం కావడం లేదని అంటున్నారు. సింపుల్ సూపర్బ్ అని చెబుతున్నారు. యంగ్ జనరేషన్ కు ఆయన అన్ని విషయాల్లోనూ ఇన్స్పిరేషన్ అని అంటున్నారు. ఇక చిరు సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం విశ్వంభర మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. సోషియో ఫాంటసీ కథాంశంతో బింబిసార ఫేమ్ వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఆ సినిమా.. వచ్చే ఏడాది సమ్మర్ లో విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. నిజానికి సంక్రాంతికి సినిమా రిలీజ్ కావాల్సి ఉన్నా పలు కారణాల వల్ల వాయిదా పడింది.

# స్టార్ హీరోయిన్ స్టన్నింగ్ లుక్ వైరల్ శ్రీలంకన్ బ్యూటీ జాక్విలిన్ ఫెర్నాండెజ్

పరిచయం అవసరం లేదు. ఇటీవల కొన్ని వివాదాలతో ఈ బ్యూటీ పేరు నిరంతరం హెడ్ లైన్స్ లోకొచ్చింది. శ్రీలంకన్ బ్యూటీ జాక్విలిన్ ఫెర్నాండెజ్ పరిచయం అవసరం లేదు. ఇటీవల కొన్ని వివాదాలతో ఈ బ్యూటీ పేరు నిరంతరం హెడ్ లైన్స్ లోకొచ్చింది. తనకు 2024 తీపి చేదుగుళికల మిశ్రమం. మరోవైపు లక్షలాది మంది ఫాలోవర్స్ తో సోషల్ మీడియాల్లో టాప్ స్టార్ గా వెలిగిపోతోంది జాకీ. ఇంతకుముందు ప్రభాస్ సాహో లోను జాక్విలిన్ ప్రత్యేక గీతంలో నర్తించింది. ప్రస్తుతం ఈ బ్యూటీ బాలీవుడ్ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అక్షయ్ కుమార్ హౌస్ ఫుల్ 5 చిత్రంలోను ఈ బ్యూటీ నటిస్తోంది. ఇప్పుడు నటుడు సోనూసూద్ దర్శకత్వం వహించిన తొలి చిత్రం ఫతేలో నటించింది. ఇది సోనూ, జాకీ ఇద్దరికీ కొత్త ఎత్తులకు తీసుకెళ్లే హై ఆక్టేన్ యాక్షన్ చిత్రం అని చెబుతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ సోమవారం ఆవిష్కరించారు. ఇందులో జాక్వెలిన్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాలలో జాక్విలిన్ ఎనర్జీ అందరి దృష్టిని ఆకర్షించింది. ట్రైలర్ లాంచ్‌లో మాట్లాడుతూ, జాక్వెలిన్ తన సహనటుడు, దర్శకుడు సోనూతో కలిసి పనిచేసిన అనుభవం గురించి వెల్లడించింది. కథ విన్నప్పుడే సోనూ కళ్లలో నాపై చాలా నమ్మకం కనిపించింది. దర్శకుడిగా అతడి అభిరుచిని చూశాను. అందుకే ఈ చిత్రం చేయాలని భావించాను అని జాక్వెలిన్ గుర్తుచేసుకుంది. చాలా ఫ్రెష్ గా ఉండే పాత్రలో నటించాను. ఈ సినిమా కథనం చాలా శక్తివంతంగా ఉ



ంటుందని కూడా జాకీ చెప్పింది. సోనూ సూద్‌తో కలిసి పని చేయడం అద్భుతమైన శక్తిని ఇచ్చిందని దర్శకుడిగా అతడు చక్కని పాత్రను పోషించాడని కూడా కితాబిచ్చింది. ఈ లెజెండ్ సోను దర్శకత్వంలో నటించడం చాలా భిన్నమైన అనుభవం. నాలో ఉన్న బెస్ట్ ని బయటకు తీసుకురావడానికి నిబద్ధతతో పని చేసాడని జాకీ ప్రశంసించింది.

నివాస్ న్యూస్ సినిమా



మేఘాశుక్లా హాట్ ఇన్ వైట్